నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
శనివారం 13 ఏప్రిల్ 2024 పేజీలు 8
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు

# మేకపాటి కోటకు బీటలు......

**మూడు ఎన్నికల్లో గెలుపు.**
**ప్రస్తుతం ఎదురీత.**
**వలసలతో ఉక్కిరి బిక్కిరి.**
**గౌతమ్ రెడ్డి వర్గం దూరం.**
**చెప్పుడు మాటలు వల్లే.**
**క్షేత్ర స్థాయి లో అవగాహన లోపం.**






**నెల్లూరు ప్రతినిధి, మూరంరెడ్డి సుబ్బారెడ్డి (మేజర్ న్యూస్ )** నేతలకు క్షేత్ర స్థాయి లో అవగాహన లోపం వలన కొందరు చెప్పుడు మాటలే నిజమని నమ్మితే ఎంతటి నేతలైన దెబ్బతినడం చరిత్ర చెప్పిన సత్యం. వారి నియోజకవర్గాలలో వారి వర్గం ఎంతటి కోటలైన బీటలు వారి తమనే నిజం ప్రస్తుతం శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఆత్మకూరు నియోజకవర్గం లో చోటు చేసుకొంది. శ్రీ పొట్టి శ్రీరాములునెల్లూరు జిల్లా లోని ఆత్మకూరు నియోజకవర్గం రాష్ట్ర విభజన నుంచి మేకపాటి వర్గం కు కంచు కోటలా ఉంది. 2014లో జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం సాధించి న ఆత్మకూరు నియోజకవర్గం నుంచి వైస్సార్సీపీ అభ్యర్థి మేకపాటి గౌతమ్ రెడ్డి విజయం సాధించారు. 2019ఎన్నికల్లో ఇదే నియోజకవర్గం నుంచి మేకపాటి గౌతమ్ రెడ్డి ఘన విజయం సాదించి మంత్రి పదవి లో పని చేశారు. రెండు ఎన్నికల్లో మేకపాటి గౌతమ్ రెడ్డి విజయం సాధించి నియోజకవర్గం లో తనకంటూ ఒక వర్గం ను ఏర్పాటు చేసుకొన్నారు. గ్రామ స్థాయి లో సైతం ప్రజలను ఆప్యాయము గా పలకరిస్తూ దగ్గరికి తీసుకోవడం తో నియోజకవర్గం మొత్తం ఆయన గుప్పిట్లో నే ఉండేది. దీనికి తోడు గౌతమ్ రెడ్డి పాలన లో ప్రతిపక్షాలు సైతం విమర్శించేందుకు వేలు లేకుండా అవినీతి రహిత పాలన అందించారు. దీంతో ఎవరూ పోటీ చేసిన మేకపాటి కి తిరుగులేదనే ఉండగా నియోజకవర్గం ని తమ కంచుకోట గా మలుచు కొన్నారు. ఇదే సమయంలో మేకపాటి గౌతమ్ రెడ్డి గుండె పోటుకు గురై మృతి చెందడం తో నియోజకవర్గం మొత్తం ఒక్కసారి గా కన్నీరు కార్చింది. 2022లో జరిగిన ఉప ఎన్నికల్లో మేకపాటి గౌతమ్ రెడ్డి సోదరుడు మేకపాటి విక్రమ్ రెడ్డి 50వేలకు పైగా మెజారిటీ తో ఘన విజయం సాధించారు. దీంతో నియోజకవర్గం లో మేకపాటి వారికి తిరుగులేదని అంతా భావించారు. ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లో వైస్సార్సీపీ అభ్యర్థి మేకపాటి విక్రమ్ రెడ్డి ఎదురీత వలసిన పరిస్థితులు కనిపిస్తున్నాయి.

**వలసలతో ఉక్కిరి బిక్కిరి..........**

ఎన్నికల ప్రచారం ఊపుఅందుకోవడం

మిగతా 8లో

## ఆంధ్రరాష్ట్ర ప్రయోజనాల కోసమే ఉమ్మడిగా పోటీ

- నెల్లూరులోని ఓ కళ్యాణమండపంలో హమాలీలు ఆత్మీయ సమావేశం
- ముఖ్యఅతిథులుగా హాజరైన డాక్టర్ పొంగూరు నారాయణ
- నారాయణకు ఘనస్వాగతం పలికిన బీజేపీ నాయకులు, హమాలీలు నాయకులు
- టీడీపీ ప్రభుత్వంలో హమాలీలకు తగిన ప్రాధాన్యత ఇస్తామని భరోసా ఇచ్చిన డాక్టర్ నారాయణ



**నెల్లూరు సిటీ (మేజర్ న్యూస్)**ఆంధ్ర రాష్ట్ర ప్రయోజనాలు, ప్రజల సంక్షేమం దృష్ట్యా టీడీపీ, జనసేన, బీజేపీలు ఉమ్మడి కూటమిగా రానున్న ఎన్నికల బరిలో నిలిచినట్లు మాజీ మంత్రివర్యులు, నెల్లూరు సిటీ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు. నెల్లూరుస్టోన్‌హౌస్‌పేటలోని ఓ కళ్యాణమండపంలో భారతీయ జనతాపార్టీ నాయకులు ఏర్పాటు చేసిన హమాలీలు నాయకులు, కార్మికుల ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ పొంగూరు నారాయణతో పాటు డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్‌యాదవ్, నారాయణ విద్యాసంస్థల జీఎం విజయభాస్కర్‌రెడ్డిలు హాజరయ్యారు. ఆత్మీయ సమావేశానికి విచ్చేసిన నారాయణకు బీజేపీ నాయకులు, హమాలీల నాయకులు, కార్మికులు ఘనంగా సత్కరించారు. పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడుతూ నెల్లూరు

మిగతా 2లో

## ప్రత్యక్షంగా ఎదుర్కొలేక సమస్కార హీన మాటలు.

- మహిళలకు విలువ ఇవ్వని నాయకులు మనకెందుకు.
- మనకు ఎవరు మేలు చేస్తారు వాళ్ళకి ఓటు వేయండి.
- భవిష్యత్తు తరాలను దృష్టిలో ఉంచుకొని గెలిపించుకోండి.
- కోవూరు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

2లో...



## తెలుగుదేశం పార్టీకి జై కొట్టిన వాలంటీర్లు

- కోవూరు నియోజకవర్గానికి సంబంధించి 40 మంది వాలంటీర్ల రాజీనామా
- వేమిరెడ్డి దంపతుల ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా టీడీపీలో చేరిక
- చంద్రబాబు నాయుడుగారితోనే అభివృద్ధి, వాలంటీర్ల సంక్షేమం సాధ్యమని వెల్లడి



2లో...

## ఈనెల 18 నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం

- నామినేషన్ల ర్యాలీలకు అనుమతులు తప్పనిసరి
- ప్రచారాల్లో వ్యక్తిగత విమర్శలు చేయొద్దు
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరినారాయణన్



2లో...

## హెూమ్ ఓటింగ్ ప్రక్రియ పటిష్టంగా నిర్వహించండి.

- రిటర్నింగ్ అధికారి వికాస్ మర్మత్, ఐ.ఏ.యస్

2లో...



# నెల్లూరు నియోజకవర్గం

## ఈనెల 18 నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం

**నెల్లూరు, (మేజర్ న్యూస్)**ఈనెల 18 నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభవుతుందని, ఈనెల 25వ తేదీ మధ్యాహ్నం 3 గంటలలోగా నామినేషన్ల ప్రక్రియ పూర్తవుతుందని కలెక్టర్ హరినారాయణన్ చెప్పారు. శుక్రవారం ఎస్ ఆర్ శంకరన్ విసి హాల్లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అసెంబ్లీకి సంబంధిత ఆర్వో కార్యాలయం, లోక్‌సభకు కలెక్టరేట్‌లో ఆర్వో కార్యాలయంలో నామినేషన్లు దాఖలు చేయాలన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులందరూ ఎన్నికల సంఘం నిబంధనలను పూర్తిగా అవగాహన చేసుకోవాలని, జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని అమలు చేసేందుకు సహకరించాలని కోరారు. నామినేషన్లు దాఖలు చేసే సమయంలో ఆర్వో కార్యాలయం గేటు నుంచి 100 లోపు వరకు మాత్రమే వాహనాలను అనుమతి వుంటుందని, 100 మీటర్ల దాటితే మూడు వాహనాలకు అనుమతి వుంటుందని, గేటు నుంచి అభ్యర్థితో పాటు నలుగురికి మాత్రమే అనుమతి వుంటుందని కలెక్టర్ చెప్పారు. ఇప్పుడు తీసుకున్న వాహనాలకు అనుమతులన్నీ ఈనెల 17 సాయంత్రంతో ముగుస్తాయని, 18 నుంచి పార్టీ అధ్యక్షుడికి మాత్రమే ఒక వాహనానికి అనుమతి వుంటుందన్నారు. ప్రచారంలో వినియోగించే వాహనాలకు కూడా అనుమతులు తీసుకోవాలని చెప్పారు. అన్ని రాజకీయ పార్టీలకు నూతన నామినేషన్ పత్రాలను అందజేశామని, వీటిని క్షుణ్ణంగా పరిశీలించి ఎటువంటి తప్పులు, పొరపాట్లు లేకుండా పూర్తిచేయాలని సూచించారు. నామినేషన్‌లో ఎటువంటి ఖాళీలు వుండకూడదన్నారు. ఫామ్%--%ఎ, ఫామ్%--%బి పత్రాలను ఇంకుతో మాత్రమే సంతకం చేసి అందించాలన్నారు. లేటెస్ట్ అఫిడవిడ్ ఫామ్%--%26, లేటెస్ట్ నామినేషన్ పత్రాలను మాత్రమే వినియోగించాలన్నారు. ఇంటింటి ప్రచారానికి ఎటువంటి అనుమతలు అవసరం లేదని, అయితే ప్రచారం చేసే ప్రాంతం, ప్రచార సమయం మొదల్కెన వివరాలను మాత్రం సంబంధిత ఆర్వో కార్యాలయం, పోలీసుస్టేషన్‌లో సమాచారం మాత్రం తప్పనిసరిగా తెలియజేయాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ లవన్న, ఈవీఎం నోడల్ అధికారి పద్మాదేవి, రాజకీయ పార్టీల ప్రతినిధులు వైయస్సార్సీపి నుంచి మురళీధర్ రెడ్డి, జి నారాయణ, టిడిపి నుంచి రసూల్, సురేంద్రబాబు, బిజెపి నుంచి శ్రీనివాస్, సీపీఐ నుంచి అజయ్‌కుమార్, ఎలక్షన్ సెక్షన్ సూపరింటెండెంట్ సుబ్రహ్మణ్యం, కలెక్టరేట్ ఏవో మధుసూదనశర్మ, ఎన్నికల విభాగం అధికారులు ఆషర్, అశోక్ పాల్గొన్నారు.

## హోమ్ ఓటింగ్ ప్రక్రియ పటిష్టంగా నిర్వహించండి.

### - రిటర్నింగ్ అధికారి వికాస్ మర్మత్, ఐ.ఏ.యస్

**నెల్లూరు కార్పొరేషన్( మేజర్ న్యూస్)**అన్ని విభాగాలను సమన్వయం చేసుకుని సార్వత్రిక ఎన్నికల ప్రక్రియను ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలని నెల్లూరు సిటీ అసెంబ్లీ 117 నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి / కమిషనర్ వికాస్ మర్మత్, ఐ,ఏ,యస్., సూచించారు. సెక్టర్ అధికారులు, సూపర్ వైజర్లు, బి.ఎల్.ఒలకు నగర పాలక సంస్థ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో సమీక్షా సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్.ఓ మాట్లాడుతూ చీఫ్ ఎలక్షన్ కమిషన్ వారి ఆదేశాల మేరకు, జిల్లా ఎన్నికల అధికారి సూచనల మేరకు ఎన్నికల ప్రక్రియలో పాల్గొనే సిబ్బంది విధివిధానాలను వివరించారు. హోమ్ ఓటింగ్ నిర్వహణకు నిర్దేశించిన గృహాలకు వెళ్లి కుటుంబ సభ్యులకు సమాచారం అందించాలని సూచించారు. 18 వ తేదీ నుంచి 20 వ తేదీ వరకు ఫార్మ్ -12 డి ద్వారా 85 సంవత్సరాలు దాటిన వారు, దివ్యాంగులకు ఇంటి వద్దకే సిబ్బంది వెళ్లి ఓటు హక్కును వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఈ సమావేశంలో నగర పాలక సంస్థ ఏ.ఆర్.ఓ. పి.దేవీ కుమారీ, ఏ.ఈ.ఆర్.ఓ. వేంకటేశ్వర రావు, టి.పి.ఆర్.ఓ. ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆంధ్రరాష్ట్ర ప్రయోజనాల కోసమే ఉమ్మడిగా పోటీ

బీజేపీ కార్యాలయంలో హమాలీలు ఆత్మీయ సమావేశం ఏర్పాటు చాలా ఆనందంగా ఉందన్నారు. టీడీపీ ప్రభుత్వంలో హమాలీల సంక్షేమం కోసం ఎంతో చేశామని చెప్పారు. రానున్న టీడీపీ ప్రభుత్వంలో తగిన ప్రాధాన్యత ఇస్తామని భరోసా ఇచ్చారు. అదేవిధంగా టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడిగా పోటీ చేస్తుండడం సంతోషంగా ఉందన్నారు. 2014 నుంచి 2019 వరకు ఎన్‌డీఏ భాగస్వామ్యంతో రాష్ట్రంలో అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలను చేపట్టడం జరిగిందని తెలిపారు. నెల్లూరులో చేపట్టిన అండర్‌గ్రౌండ్‌డ్రైనేజి, తాగునీటి పథకానికి రూ.1100 కోట్ల నిధులను హడ్కో ద్వారా చేపట్టడం జరిగిందన్నారు. ఇందుకు కేంద్రప్రభుత్వ సహకారం ఉందని తెలిపారు. ప్రత్యేక హోదా విషయమై ఎన్‌డీఏ నుంచి టీడీపీ బయటకు వచ్చిందని తెలిపారు. అయితే అప్పట్లో జగన్‌మోహన్‌రెడ్డి గతంలో ప్రత్యేక హోదా తెస్తానని దుష్ప్రచారం చేశారన్నారు. అనంతరం గెలిచిన వారు ఆ విషయాన్ని మరచిపోవడం దౌర్భాగ్యమని తెలిపారు. కానీ ప్రస్తుతం రాష్ట్ర ప్రయోజనాల కోసం మళ్లీ ఎన్‌డీఏతో మళ్లీ కలిసి రానున్న ఎన్నికల్లో పోటీ చేయడం జరుగుతుందని చెప్పారు. ప్రస్తుతం రాష్ట్రంలో రాక్షస పరిపాలన సాగుతుందని నారాయణ మండిపడ్డారు. మాట్లాడితే అక్రమ కేసులు పెట్టడమో, జైలుకు పంపడమో చేస్తున్నారని దుయ్యబట్టారు. ప్రపంచంలోనే ప్రజాస్వామ్యం కలిగినది భారతదేశంలో అయితే... మన రాష్ట్రంలో ప్రజాస్వామ్యం లేకుండాపోయిందన్నారు. యువత భవిష్యత్ కోసం రాష్ట్రం డెవలప్‌మెంట్ కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ప్రధాన మోదీ భారతదేశాన్ని ఎంతో అభివృద్ధి చేశారని కొనియాడారు. పరిశ్రమలు వస్తేనే యువతకు ఉపాధి కలుగుతుందని చెప్పారు. అయితే నియంతృత్వపాలన సాగిస్తున్న జగన్ వైఖరికి పరిశ్రమలు వేరే రాష్ట్రాలకు వెళ్లిపోతున్నాయని మండిపడ్డారు. రాష్ట్రాన్ని డెవలప్‌మెంట్ చేసి ఆదాయాన్ని తీసుకోవాల్సింది పోయి అప్పులపాలు చేశారని ఆగ్రహించారు. అందరికీ అనుకూలంగా ఉంటుందని సౌలభ్యంగా ఉండే ప్రాంతంలోనే రాజధాని నిర్మాణం చేపడితే... అవగాహన లేని వైసీపీ ప్రభుత్వం దాన్ని పూర్తిగా మరుగునపడేసిందన్నారు. కేవలం డెవలప్‌మెంటే టీడీపీ లక్ష్యంగా ముందుకెళు తున్నామని చెప్పారు. నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన తాను ఇంతస్థాయి ఎదిగానంటే అది కేవలం చదువుకోవడం వల్లనేనని, ఆ దిశగా యువత కూడా చదువుకుని ఉన్నత స్థితికి ఎదగాలని కోరారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే తనను, ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి గెలిపిస్తే... ఇటు రాష్ట్ర, అటు కేంద్ర నిధులతో నెల్లూరుతో పాటు రాష్ట్రాన్ని ఎంతో డెవలప్‌మెంట్ చేసుకోవచ్చని ధీమా వ్యక్తం చేశారు. నెల్లూరును మోడల్‌సిటీగా మార్చే బాధ్యత తాము తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ఆ మేరకు తమకు మద్దతు ఇవ్వాలని నారాయణ కోరారు.

## ప్రత్యక్షంగా ఎదుర్కోలేక సమస్కార హీన మాటలు.

**విడవలూరు మేజర్ న్యూస్.** నన్ను ప్రత్యక్షంగా ఎదుర్కోలేక సంస్కారహీనంగా మాట్లాడుతున్నారని ఇలాంటి మాటలు సమర్థవంతమైన నాయకుడు లక్షణం కాదని కోవూరు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. మండలంలోని వావిళ్ళ గ్రామంలో శుక్రవారం ఎన్నికల ప్రచారాన్ని తిరుత పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన మాట్లాడుతూ 40 సంవత్సరాలనుండి చరిత్ర కలిగిన రాజకీయ కుటుంబం సంస్కారహీనంగా రాజకీయాలు చేస్తున్నారని నల్లపురెడ్డి కుటుంబ సభ్యులపై పరోక్షంగా మండిపడ్డారు. ఈ మేరకు టిడిపి జనసేన బిజెపి నాయకులు ఘన స్వాగతం పలికారు టిడిపికి ఓటు వేసి గెలిపించాలని ప్రజలకు అభివాదం చేస్తూ ప్రచార రథంలో ముందుకు సాగారు. తనపై విమర్శలు సమాధానం చెప్పాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు అభివృద్ధి ప్రజలకు చెప్పడమే సమర్థవంతమైన రాజకీయ నాయకుడు లక్షణం అని అన్నారు. ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చిన తనను ఎదుర్కోలేక అవాకులు చవాకులు పేలడం పిచ్చిపిచ్చి ఉపన్యాసాలు ఇవ్వడం రాజకీయం లక్షణం కాదన్నారు ప్రశాంతి వస్తే ప్రశాంతం నియోజకవర్గం ప్రశాంతంగా ఉంటుందని వ్యాపారస్తులు ఎవరికి కమిషన్ ఇవ్వకుండా వ్యాపారాలు చేసుకోవచ్చని వావిళ్ళ గ్రామంలో నాయకులు చెప్పిన సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యేగా తనను ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బెజవాడ గోవర్ధన్ రెడ్డి, బెజవాడ వంశీకృష్ణారెడ్డి, పాశం శ్రీహరి రెడ్డి, చెముకుల చైతన్య మాతూరు శ్రీనివాసులు రెడ్డి, హరిప్రసాద్ రెడ్డి, తాత ప్రభాకర్ ,ఎంపీటీసీ రమ,బిజెపి నాయకులు నాగేంద్ర , నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీకి జైకొట్టిన వాలంటీర్లు

**నెల్లూరు (మేజర్ న్యూస్)**జిల్లాలో సంచలనం నమోదైంది. వాలంటీర్లు కూడా తెలుగుదేశం పార్టీకి జై కొట్టడం జిల్లా రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తోంది. కోవూరు నియోజకవర్గానికి చెందిన దాదాపు 40 మంది వాలంటీర్లు స్వచ్ఛందంగా రాజీనామా చేశారు. ఐదు వేల జీతంలో బండి నెట్టుకొస్తున్న వాలంటీర్లు.. నారా చంద్రబాబు నాయుడుగారి నాయకత్వంలో, కోవూరు ఎమ్మెల్యే అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి సమక్షంలో పనిచేసేందుకు సిద్ధం అయ్యారు. ఈ సందర్భంగా నెల్లూరు పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రశాంతిరెడ్డి ఆధ్వర్యంలో టీడీపీలో చేరారు. వారికి వేమిరెడ్డి దంపతులు పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ప్రశాంతిరెడ్డి గారు మాట్లాడుతూ.. వాలంటీర్లు స్వచ్ఛందంగా రాజీనామా చేసి టీడీపీలో చేరడం రాష్ట్రంలోనే తొలిసారని అన్నారు. ఇంకా అనేకమంది వాలంటీర్లు విముక్తి కోసం వేచి ఉన్నారని, వారంతా టీడీపీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. కొన్ని ప్రాంతాల్లో వాలంటీర్లతో వైసీపీ నాయకులు బలవంతంగా రాజీనామాలు చేయిస్తున్నారన్నారు. కానీ వీరు స్వచ్ఛందంగా వచ్చి టీడీపీలో చేరారన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి చంద్రబాబు నాయుడుగారు సీఎం అయిన వెంటనే వాలంటీర్లకు 10 వేల జీతం ఇస్తారని అన్నారు. పార్టీలో చేరిన ప్రతిఒక్కరికీ సముచిత స్థానం ఉంటుందన్నారు.

# నెల్లూరు రూరల్ నియోజకవర్గం

## ఇంటర్ పరీక్షా ఫలితాల్లో పెరిగిన జిల్లా ఉత్తీర్ణతా శాతం- బాలుర కంటే బాలికలదే హవా.

**నెల్లూరు ఎడ్యుకేషన్ న్యూస్ :**మార్చి 2024 లో జరిగిన ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షా ఫలితాలను ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి సౌరభ్ గౌర్ శుక్రవారం తాడేపల్లిలోని బోర్డు కార్యాలయంలో విడుదల చేశారు. రాష్ట్రవ్యాప్తంగా, మొదటి సంవత్సరం ఉత్తీర్ణతా శాతం 67 కాగా, నెల్లూరు జిల్లాలో 24,620 మందికి గాను 17,100 మంది ఉత్తీర్ణులై 69 ఉత్తీర్ణతా శాతంతో రాష్ట్రంలో 8వ స్థానాన్ని పొందింది. గత సంవత్సరంతో పోలిస్తే ఇది 4 శాతం ఎక్కువ. అదే విధంగా, రెండవ సంవత్సరం రాష్ట్రంలో ఉత్తీర్ణతా శాతం 78 కాగా, జిల్లాలో 21,293 మందికి గాను, 17,292 మంది ఉత్తీర్ణులై 81 ఉత్తీర్ణతా శాతంతో రాష్ట్రంలో జిల్లా 6 వస్థానాన్ని ఆక్రమించింది. గత సంవత్సరంతో పోలిస్తే ఇది 8% శాతం అధికంగా ఉన్నట్లు ఇంటర్మీడియట్ బోర్డు నెల్లూరు జిల్లా ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి డాక్టర్ ఆదూరు శ్రీనివాసులు తెలియజేశారు. ఒకేషనల్ విద్యార్థులు మొదటి సంవత్సరంలో 64 శాతం, రెండవ సంవత్సరంలో 72 శాతం ఉత్తీర్ణులైనట్లు అర్ ఐ ఒ తెలిపారు.

ఈరోజు విడుదల చేసిన ఫలితాలలో ఫెయిల్ అయిన లేదా ఇంప్రూవ్ మెంట్ వ్రాయదలచుకున్న విద్యార్థులకు మే నెల 24 నుండి జూన్ నెల 1వ తేదీ వరకు సప్లమెంటరీ పరీక్షలు రెండు పూటలా జరుగుతాయని బీ దీనికి సంబంధించిన పరీక్ష ఫీజులను సంబంధిత కళాశాలలో ఈనెల 18 నుండి 24 వరకు చెల్లించవచ్చునని అర్ ఐ ఒ పేర్కొన్నారు. సప్లమెంటరీ ప్రాక్టికల్ పరీక్షలు మే నెల 1 నుండి 4 వరకు జిల్లా కేంద్రాలలో నిర్వహింపబడతాయని శ్రీనివాసులు తెలియజేశారు. ఈ ఫలితాలలో పొందిన మార్కులతో సంతృప్తి చెందని విద్యార్థులు, రీవెరిఫికేషన్ మరియు రికౌంటింగ్ లకు దరఖాస్తు చేసుకోవచ్చునని, దీనికి సంబంధించి రీకౌంటింగ్ కు ప్రతి పేపర్ కు 260/- రూపాయలు మరియు రీవెరిఫికేషన్ కు ప్రతి పేపర్ కు 1300/-రూపాయలు చొప్పున ఫీజులను ఆన్ లైన్లో ఈనెల 24 వరకు చెల్లించవచ్చునని అర్ ఐ ఒ పేర్కొన్నారు. ఈ ఫలితాలలో ఫెయిలయిన, ఆశించిన మార్కులు పొందలేక పోయిన విద్యార్థులు ఎటువంటి నిరాశ నిస్పృహలకు గురి కావద్దనిబీ తల్లిదండ్రులు, ఇంటర్ బోర్డ్ అధికారులు వారికి అండగా ఉంటారని ఇంటర్ బోర్డు కార్యదర్శి ఈ సందర్భంగా సందేశాన్ని పంపారని అర్ ఐ ఒ తెలియజేశారు.

## విజయసాయి రెడ్డి ప్రచారానికి రావాలని ఆహ్వానం



**నెల్లూరు (మేజర్ న్యూస్)**సోనూ సూద్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రముఖ సినీ నటులు సోను సూద్ తో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నేత సమీర్ ఖాన్ శుక్రవారం హైదరాబాదులో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాబోయే ఎన్నికల్లో నెల్లూరు నుంచి ఎంపీగా పోటీ చేస్తున్న విజయ్ సాయి రెడ్డి తరపున ప్రచారం చేయాలని విజ్ఞప్తి చేశారు. సోను సూద్ కూడా దీని పట్ల సానుకూలంగా స్పందించారు. ఉదయగిరి భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు


**CHANGE OF NAME**

I, SANI BAGYALAKSHMAMMA W/o SANI SRINIVASA RAO (Old Name) Bearing Passport No. **J6321800** resident of D.No. 11-318, Krishna Complex, Bomma Madhavaiah Street, Santhapeta Nellore,SPSR Nellore Dist, (A.P) do hereby change my name as **SAMI BHAGYALAKSHMI W/o SAMI SRINIVASA RAO** (New Name)

**CHANGE OF NAME**

I, SANI SRINIVASA RAO S/o SANI VENKATA SWAMY(Old Name) Bearing Passport No. J6321805, resident of D.No. 11-318, Krishna Complex, Bomma Madhavaiah Street, Santhapeta Nellore, SPSR Nellore Dist, (A.P) do hereby change my name as **SAMI SRINIVASA RAO S/o SAMI VENKATA SWAMY** (New Name).

**CHANGE OF NAME**

I, DEEPU H JAIN S/o HEERACHAND JAIN (Old Name) resident of D.No. 17-441, Flat No.404, Shivam Heights, Achari Street, Barkas Center, Nellore, SPSR Nellore Dist, (A.P) do hereby change my name as **DEEPU JAIN S/o HIRACHAND JAIN** (New Name)

**CHANGE OF NAME**

I, RAMANIK DHWANI D/o PUKRAJI RAMANIK (Old Name) resident of D.No. 17-441, Flat No. 404, Shivam Heights, Achari Street, Barkas Center, Nellore, SPSR Nellore Dist, (A.P) do hereby change my name as **DHWANI JAIN W/o DEEPU JAIN** (New Name).

# కోవూరు నియోజకవర్గం

## వైయస్సార్సీపి గెలిపించండి



బుచ్చిరెడ్డిపాలెం మేనేజర్ న్యూస్: రాష్ట్రంలో వైఎస్ఆర్సిపి గెలిపించాలని కోవు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి అభ్యర్థి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి సతీమణి గీతారెడ్డి, కోడలు పూజ కోరారు. బుచ్చిరెడ్డిపాలెం లోని 11, 12 వార్డులలో శుక్రవారం వీరు ఇంటింటికి ప్రచారం చేశారు. తన భర్త వైఎస్ఆర్సిపి అభ్యర్థి నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి. నెల్లూరు పార్లమెంటు అభ్యర్థి విజయసాయి రెడ్లకు ఓట్లు వేసి గెలిపించాలని కరపత్రాలు పంచుతూ విజ్ఞప్తి చేశారు. కోవూరు నియోజకవర్గ ప్రజలు నల్లపరెడ్డి ఎంతో ఆదరించారని వారి రుణం తీర్చు కో లేమని గీతారెడ్డి తెలిపారు వీరి వెంట వైఎస్ఆర్సిపి మహిళలు భారీగా పాల్గొన్నారు. ఈ ప్రచారంలో మున్సిపల్ చైర్ పర్సన్ మోర్ల సుప్రజా మురళి 11వ వార్డ్ కౌన్సిలర్ రాచూరి సత్యనారాయణ, 12వ వార్డ్ కౌన్సిలర్ యానాదిరెడ్డి, టంగుటూరి మల్లికార్జున్ రెడ్డి, మోర్ల మురళి ,అనంతమ్మ, షకీలా బేగం, అల్లా బక్షు, చీరల ప్రసాద్ యాదవ్, శ్రీకాంత్ రెడ్డి, విల్సన్, శ్రీనివాసులు రెడ్డి, శివ కుమార్ రెడ్డి, మల్లారెడ్డి, ఎన్నమోరి నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు తీరుస్తా.... సహకరించండి



బుచ్చిరెడ్డిపాలెం మేజర్ న్యూస్'- నాయి బ్రాహ్మణులు సమస్యలు తీరుస్తానని ఎన్నికల్లో తమకు సహకరించాలని కోవూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థిని వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి పిలుపునిచ్చారు. బుచ్చిరెడ్డిపాలెం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం జరిగిన నాయి బ్రాహ్మణుల సాధికార సమితి ఆత్మీయ సమ్మేళనంలో వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. తనకు నాయి బ్రాహ్మణుల సమస్యలు తెలుసునని తెలిపారు. తిరుమలలో కళ్యాణకట్ట నాయి బ్రాహ్మణులు తనతో ఎంతో మంచిగా ఉంటూ సమస్యలు తెలుపుకునేవారని అందువలన మీ సమస్యలు బాధలు తనకు తెలుసునని తెలిపారు. తాను, తన భర్త వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మీకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ ఎన్నికల్లో తను తన భర్త గెలిచి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే డిమాండ్లు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు చెమటల వెంకటేశ్వర్లు, గోనుగుంట జయమ్మ, జొన్నవాడ సతీష్, సూరయపాలెం పవన్ కుమార్, నారాయణ, తెలుగుదేశం పార్టీ నాయకులు లక్ష్మీ సుబ్రహ్మణ్య నాయుడు, సుర శ్రీనివాసులు రెడ్డి, పురుషోత్తం, ప్రత్యూష, గుత్తా శ్రీనివాసులు, ఎం వి శేషయ్య, బత్తల హరికృష్ణ, అందే ప్రత్యూష, దుఖిశెట్టి హరినాథ్, బిజెపి నాయకులు, కాసా శ్రీనివాసులు, వినయ్ నారాయణ, రవణమ్మ, పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

## 30 మద్యం బాటిళ్లు స్వాధీనం



మర్రిపాడు మేజర్ న్యూస్: బెల్ట్ దుకాణాలకు తరలి వెళ్తున్న అక్రమ మద్యం బాటిల్ను ను స్థానిక ఎస్సై విశ్వనాథరెడ్డి శుక్రవారం స్వాధీనపరుచుకున్నారు. మండల పరిధిలోని కృష్ణాపురం నుంచి దుత్తలూరు మండలం నందిపాడుకు తరలి వెళ్తున్న 20 మద్యం సీసాలను స్వాధీనంతో పాటు తరలిస్తున్న బత్తల వెంగయ్యను అదుపులోకి తీసుకున్నారు. అలాగే డిసిపల్లి గ్రామంలో కర్ణా మాల్యాద్రి కూల్ డ్రింక్ షాప్ లో 10 బాటిల్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

# రాజేంద్ర ఒక హిజ్రా- మాజీ పెన్నా డెల్టా చైర్మన్ ఎర్రం రెడ్డి గోవర్ధన్ రెడ్డి



బుచ్చిరెడ్డిపాలెం మేజర్ న్యూస్:- నల్లపరెడ్డి రాజేంద్ర నాథ్ రెడ్డి ఆడ ,మగ కానీ హిజ్రా లాంటి వాడని పెన్నా డెల్టా మాజీ చైర్మన్ ఎర్రం రెడ్డి గోవర్ధన్ రెడ్డి తెలిపారు. బుచ్చిరెడ్డిపాలెం లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం నాడు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎర్రం రెడ్డి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ కోవూరు నియోజకవర్గంలో ఎన్నికలు జరిగితే వ్యక్తిగత దూషణలు, తగాదాలు లేకుండా ప్రశాంతంగా జరిగేవని గుర్తు చేశారు. ప్రస్తుత ఎన్నికల్లో నల్లపరెడ్డి వ్యక్తిగత దూషణలకు దిగుతూ ప్రశాంత వాతావరణము ను దెబ్బతీస్తున్నారు. నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి తన తమ్ముళ్లు చనిపోయారని పిండాలుకూడా పెట్టిన విషయం రాజేంద్రనాథ్ రెడ్డి మరిచిపోయారని ప్రశ్నించారు. రాజేంద్రనాథ్ రెడ్డికి రాజకీయ జ్ఞానం లేదని ఎప్పుడు ఎవరితో ఉంటారు తెలియదని తెలిపారు. తన అన్న నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డికి టికెట్ ఇవ్వవద్దు జగన్మోహన్ రెడ్డికి చెప్పిన రాజేంద్రనాథ్ రెడ్డి ఇప్పుడు ఏమి ఆశించి అన్న పంచన చేరాడని విమర్శించారు. ఇప్పుడు ఈ వెధవ అన్నదమ్ములు కలిసి తమ పార్టీ అభ్యర్థిని వ్యక్తిగతంగా విమర్శించడం సిగ్గుచేటని తెలిపారు. రాజేంద్రనాథ్ రెడ్డి కొడుకు భార్య ఇప్పుడు ఎక్కడ ఉందని తాము లోతులోకి వెళితే వీరి నీచ బాగోతం బయట పడుతుందని తమకు విజ్ఞత ఉండడంతో వ్యక్తిగత విమర్శలు చేయడం లేదని గుర్తించాలని కోరారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి రాజ్యసభలుగా ఉన్నప్పుడు కోవూరు నియోజకవర్గంలో కార్యక్రమాల కోసం గంట ముందుగానే ఆయన ఇంటికి వెళ్లి బయట కూర్చొని ఎదురుచూసిన ప్రసన్న కుమార్ రెడ్డి ఇప్పుడు విమర్శించడం ఏమిటన్నారు నలపరెడ్ల కీర్తిని ఈ ఇద్దరు అన్నదమ్ములు మంట కలుపుతున్నారన్నారు. తన తమ్ముళ్లు చనిపోయారని నీకు నాకు మూడవ తమ్ముడికి, నాలుగవ తమ్ముడిని అందరిని పిలిచి వారిని ఏ గతిపాలు చేశావో నియోజకవర్గం మొత్తం తెలుసునని ఎద్దేవా చేశారు. నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి చనిపోతే కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇవ్వకపోతే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కృషిచేసి తెలుగుదేశం పార్టీ టికెట్ ఇప్పించి గెలిపించి తర్వాత మంత్రిని చేయిస్తే ఆ పార్టీకి నీవు పొడిచింది ఏమిటని వెన్నుపోటు ప్రసన్న అంటూ ప్రశ్నించారు. నీవు ఈ ఐదు సంవత్సరాలలో చేసిన అవినీతిపై ఏ సెంటర్లో నైనా చర్చకు తాను సిద్ధమని నీవు సిద్ధమా అంటూ ప్రసన్నకుమార్ రెడ్డి కి సవాల్ విసిరారు. మీ ఇంటికైనా వస్తా అక్కడైనా చర్చికి వస్తావా ప్రసన్న అంటూ నిలదీశారు. పెన్నా నదిలో 1000 కోట్ల రూపాయలు విలువచేసే ఇసుకను మాయం చేసి నీవు 40 కోట్లు తీసుకున్నది మాకు తెలుసునని తెలిపారు. నియోజకవర్గంలో మండలానికి నలుగురి నింపుకు చేసుకొని వారి అవినీతితో పర్సంటేజీలు తీసుకున్న ప్రసన్నకుమార్ రెడ్డి బాగోతం నియోజకవర్గం మొత్తం తెలుసునన్నారు. ఈ ఎన్నికలలో కోవూరు నియోజకవర్గంలో నల్లపరెడ్లకు సమాధి ఖాయమని కోటకు వెళ్లాల్సిందేనని తెలిపారు. ప్రశాంత కోవూరు నియోజకవర్గం కోసం ప్రజలు ఎన్నికలలో తమ పార్టీ అభ్యర్థులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి లను గెలిపించాలని కోరారు. బుచ్చిరెడ్డిపాలెం సొసైటీ మాజీ చైర్మన్ ఏటూరి శివరామ కృష్ణారెడ్డి మాట్లాడుతూ రాజేంద్రనాథ్ రెడ్డి తన ఆడపడుచు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పై వ్యక్తిగత ఆరోపణలు చేయడం మంచిది కాదన్నారు. అన్నా అంటూ అన్న పై పోటీ చేయడం ఏమిటని రాజేంద్రనాథ్ రెడ్డి మాట్లాడడం రాజ్యాంగ వ్యతిరేకమని తెలిపారు. రాజ్యా ంగం ప్రకారం ఎవరైనా, ఎవరి పైన పోటీ చేయుచున్నారు. ఈ సమావేశంలో పుట్టా లక్ష్మి సుబ్రహ్మణ్యం నాయుడు, సు రా శ్రీనివాసరెడ్డి, నెల్లూరు ప్రభాకర్ రెడ్డి, జోగుంట పురుషోత్తం, ఎం.వి శేషయ్య, బత్తల హరికృష్ణ, దుగ్గిశెట్టి హరినాథ్, వెంకటేశ్వర్ రెడ్డి, బాలా కుమార్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# అంగరంగా వైభవంగా రధోత్సవం



సంగం( మేజర్ న్యూస్)సంగం మండల కేంద్రంలోని శ్రీ కామాక్షి దేవి సమేత సంగమేశ్వర స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాల సందర్భంగా సంగమేశ్వర స్వామి రథోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ముందుగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను పరిమళ పుష్పాలతో అలంకరించి రథం మీద కొలువుదీర్చారు. అనంతరం గ్రామ పుర వీధుల్లో భక్తుల హర హర మహాదేవ నామాల మధ్య రథోత్సవం వైభవంగా సాగింది. భక్తులు పెద్ద సంఖ్యలో రథోత్సవంలో పాల్గొని స్వామి అమ్మవారి నీ దర్శించుకున్నారు. రథం ముందు భక్తులు టెంకాయ కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులు స్వామి అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. రథోత్సవంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సీఐ రవి నాయక్, ఎస్సై నాగార్జున రెడ్డి బందోబస్తు ఏర్పాటు చేసి దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ రథోత్సవానికి కోటు దయాకర్ రెడ్డి, కోటు కరుణాకర్ రెడ్డి కుటుంబ సభ్యులు ఉభయకర్తలుగా వ్యవహరించారు.

## పాతాళపల్లికి 10 కోట్ల నిధులు ఇచ్చాం

## ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి



అనంతసాగరం (మేజర్ న్యూస్) పాతాళపల్లి పంచాయతీలో పది కోట్ల నిధులు వెచ్చించి పలుభవనాలు,వివిధ అభివృద్ధి పనులు చేపట్టామని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. శుక్రవారం అనంతసాగరం మండలంలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతసాగరంలో పార్టీలో చేరికల కార్యక్రమంలో పాల్గొని అనంతరం పాతాళపల్లి గ్రామానికి వెళ్లారు. పాతాళపల్లి గ్రామ వైసిపి నాయకుడు బిజీ వేముల పిచ్చిరెడ్డి వందలాదిమంది కార్యకర్తలతో మేల తాళాలతో ఆయనకు స్వాగతం పలికారు. ఎమ్మెల్యే విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ పంచాయతీలో వైసిపి ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో పదికోట్ల నిధులు వెచ్చించామన్నారు. చంద్రబాబు హయాంలో పంచాయతీకి కేవలం 40 ఎనిమిది లక్షల మాత్రమే నిధులు మంజూరు అయ్యాయని అన్నారు. పంచాయతీలో చుక్కల భూమికి సంబంధించి 25 ఎకరాల లబ్ధిదారులకు మేలు జరిగింది అన్నారు. గ్రామంలో ఆర్ ఓ ప్లాంటు ఏర్పాటుకు కృషి చేస్తానని, స్మశాన వాటికకు ప్రహరీ గోడ నిర్మాణ ఆవశ్యకతను గుర్తించామన్నారు. మరలా తనకు అవకాశం ఇస్తే నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు. ప్రతి ఓటరు పేదల అభ్యున్నతికి పాటుపడిన పార్టీ ఏదన్నది గమనించాలని మేలు జరిగితేనే ఓటు వేయాలనీ అభ్యర్థించారు

## కార్యాచరణ ప్రారంభించిన అధ్యక్షురాలు



అనంతసాగరం(మేజర్న్యూస్) అనంతసాగరం మండల టిడిపి అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించిన మునగపాటి సునీత కొన్ని గంటల్లోనే కార్యాచరణ ప్రారంభించారు.వైసిపి పార్టీపై అసంతృప్తితో ఉన్న వారికి భవిష్యత్ భరోసాను ఇస్తూ టిడిపి తీర్థం పుచ్చుకునేలా వ్యూహ రచనకు పదును పెట్టారు. భాగంగా శుక్రవారం నెల్లూరులోని ఆనం స్వగృహంలో అనంతసాగరం మండలం యాకర్లపాడు, కొత్తపల్లి గ్రామాలకు చెందిన వైసిపి నాయకులు టిడిపి కండువా వేసుకున్నారు. మండల అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించిన మరొకటి రోజు నుంచే పార్టీ బలోపేతానికి సమాయత్తమయ్యారు.ఆమె వెంట సంఘీభావంతో పార్టీ కార్యకలాపాలు, ఎన్నికల ప్రచారం సాగించేందుకు సంసిద్ధంగా ఉన్నట్లు సంకేతాలు పంపారు.మండల బాధ్యతను చిత్తశుద్ధితో స్వీకరించి పార్టీకై పాటుపడుతున్న సునీతను ఆనం అభినందించారు.

## నేటి నుంచి మర్రిపాడులో అగ్నిమాపక వారోత్సవాలు

మర్రిపాడు మేజర్ న్యూస్: మండల కేంద్రమైన మర్రిపాడు లో శనివారం నుంచి అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహించబడతాయని ఎస్సై జాషువా శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్ 14 నుండి 20 వరకు అగ్నిమాపక వారోత్సవాలుజరుగుతాయన్నారు. గ్రామలలోని ప్రజలకు రోజురోజుకు పెరుగుతున్న ఎండ వేడిమికి చెప్పట్టల్సిన చర్యలు గురించి గ్రామాలలో పొగాకు బ్యార్నిలు, గడ్డివాములు మొదలగు వాటివి అగ్నిప్రమాలకు గురవుతుంటాయని ప్రజలు అప్రమత్తంగా ఉండి ఇంటికి దూరంగా ఉండేటట్టు చూసుకోవాలి జాగ్రత్తలను వివరించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# ఆత్మకూరులో హెూరెత్తిన ఆనం ప్రచారం.. విశేష స్పందన





**ఆత్మకూరు, మేజర్ న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలో శుక్రవారం సాయంత్రం మాజీ మంత్రి, ఆత్మకూరు నియోజకవర్గ తెలుగుదేశం అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి నిర్వహించిన ఎన్నికల ప్రచారం జనసందడితో హెూరెత్తింది. కిటకిట మంటూ వందలాదిమంది పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలతో రామ నారాయణ రెడ్డి అందరికీ అభివాదం, కరచాలనం చేస్తూ ఎన్నికల్లో తనను ఆదరించి, ఆశీర్వదించి ఓట్లు వేసి విజయం చేకూర్చాలాంటూ ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తిరుణాళ్ళను తలపించే విదంగా సాగిన రామ నారాయణ రెడ్డి ఎన్నికల ప్రచారంలో ప్రజలనుండి అనూహ్య, విశేష స్పందన లభించింది.ఆత్మకూరు పట్టణంలోని చావడి సెంటర్ నుండి తెలుగుదేశం పార్టీ ఆత్మకూరు నియోజకవర్గం అభ్యర్థి మాజీ మంత్రివర్యులు ఆనం రామనారాయణ రెడ్డి తన ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి తెలుగుదేశం పార్టీ రూపొందించిన కరపత్రాన్ని ఇస్తూ తనకు మరియు పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కు ఓటు వేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తూ ప్రచారం నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో టిడిపి బిజెపి జనసేన పార్టీల నాయకులు దావా పెంచలరావు, పులిమి శైలజారెడ్డి, తుమ్మల చంద్రారెడ్డి, కేతా వేణుగోపాల్ రెడ్డి, ఛంద్రా వెంకటసుబ్బానాయుడు, పిడికిటి వెంకటేశ్వర్లు నాయుడు,సుంకర పెంచల చౌదరి, చల్లా రవికుమారరెడ్డి, మాదాల శ్రీనివాసులునాయుడు, సూరా భాస్కరరెడ్డి,షేక్ గౌసేబాషా, గంధళ్ళ వేణు, గొట్టిగుండాల బుజ్జిరెడ్డి, చిట్టమూరు వెంకటేశ్వర్లు రెడ్డి, తోట సుబ్బారావు, దోర్నాదుల సురేషబాబు, నాగభూషణమ్మ, వజ్రమ్మ, సునీత, గోౖ షబ్బీర్,తోడేటి వెంకటయ్య, దాసరి మధుసూదన్ రావు, దాసరి బాలకృష్ణ, కాపా వెంకటసుబ్బయ్య, కొత్తపల్లి రమేష్, నలిశెట్టి రవికుమార్,చల్లా మోహనరెడ్డి, కంది మల్లికార్జున రెడ్డి,నలిశెట్టి శ్రీధర్,కార్యకర్తలు పట్టణ ప్రజలు భారీగా పాల్గొన్నారు.

## విద్యార్థులకు విందు భోజనం

**ఆత్మకూరు, మేజర్ న్యూస్** :ఆత్మకూరు పట్టణంలోని ఆది ఆంధ్ర ప్రాథమిక పాఠశాలలోలి హెల్పింగ్ హాండ్స్ లిలక్కు సింధూర వారి మిత్రమండలి సహాయంతో గత నాలుగు సంవత్సరముల నుంచి ఈ పాఠశాలకు అనేక విధాలుగా సహాయ సహకారాలు అందిస్తూ వస్తున్నారు. శుక్రవారం పాఠశాల విద్యార్థులకు విందు భోజనం ఏర్పాటు చేసి వారికి విద్యా సంవత్సరం ఆఖరులో ఉన్నందున రాబోయే విద్యా సంవత్సరంలో వారి చదువులను కొనసాగించాలని చెప్పి విద్యార్థులతో కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగేంద్ర ఉపాధ్యాయురాలు మాలకొండమ్మ పూర్వ విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు కృష్ణ ప్రసాద్ పాఠశాల కమిటీ సభ్యులు వెంకట్రామిరెడ్డి




గాయత్రి పాఠశాలకు సంబంధించిన సీఆర్పీ లక్ష్మీ గారు హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## ప్రత్యేక పూజల్లో మేకపాటి మణిమంజరి

**ఆత్మకూరు, మేజర్ న్యూస్** :నెల్లూరు పార్లమెంట్ మాజీ సభ్యులు మేకపాటి రాజమోహన్ రెడ్డి సతీమణి, ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాతృమూర్తి మేకపాటి మణిమంజరి శుక్రవారం సాయంత్రం ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని మాతమ్మ తల్లి దేవస్థానం, పోలేరమ్మ తల్లి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మున్సిపల్ పరిధిలోని మహిళా ప్రజాప్రతినిధులు, నాయకులతో కలసి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.



## 50 గిరిజన కుటుంబాలకు అన్నదానం





**ఆత్మకూరు, మేజర్ న్యూస్:** ఆత్మకూరులో జనత హెల్పింగ్ ఫౌండేషన్ ఆర్ధర్యం లో 50 కుటుంబాలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.జనత హెల్పింగ్ ఫౌండేషన్ సభ్యులు జశ్వంత్ జన్మదినం సందర్భంగా ఆత్మకూరు మున్సిపాలిటీ 18 వార్డ్ ఎస్టీ కాలనీ లో నిరుపేద 50 కుటుంబాలకు అన్నదానం చేశారు.ఈ కార్యక్రమం లో ఫౌండేషన్ సభ్యులుషేక్ షరీఫ్, ఎన్ మహేంద్ర, జి. సంతోష్,అశోక్,షరీఫ్, నాయబ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏఎస్ పేటలో పోలింగ్ కేంద్రాలు పరిశీలన

**అనుమ సముద్రంపేట మేజర్ న్యూస్** మండల కేంద్రమైన ఏఎస్ పేట లోని జడ్పీ హైస్కూల్లో ఏర్పాటు చేయనున్న పోలింగ్ కేంద్రాలను ఆత్మకూరు ఆర్డీవో మధులత డిఎస్పి కోటారెడ్డి సంగం సిఐ రవి నాయక్ లు పరిశీలించారు ఈ సందర్భంగా ఆర్డీవో మధులత డిఎస్పి కోటా రెడ్డిలు హైస్కూల్లోని పోలింగ్ కేంద్రాల పరిశీలించి ఏర్పాట్లు ఆరా తీశారు ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రవి కుమార్ సచివాలయ సిబ్బంది ఉన్నారు

## మర్రిపాడులో వాలంటీర్ల రాజీనామాలు



**మర్రిపాడు మేజర్ న్యూస్:**మర్రిపాడు మండలంలోని అల్లంపాడు, మర్రిపాడు, చిలకపాడు, బీమవరం, చిన్నమాచనురు పల్లవోలు గ్రామానికి చెందిన 24 మంది శుక్రవారం వాలంటీర్లు రాజీనామా చేశారు. వ్యక్తిగత కారణాలతో రాజీనామా చేశామే తప్ప తమపై ఎటువంటి రాజకీయ ఒత్తిళ్లు బలవంతం లేదని వాలంటీర్లు తెలిపారు.

## తెలుగుదేశం పార్టీ లోకి పలువురు చేరిక



సంగం (మేజర్ న్యూస్ ) మండలం లోని జండాదిబ్బ గ్రామం లో శుక్రవారం వైస్సార్సీపీ పార్టీ నుంచి తెలుగుదేశం పార్టీ లోనికి తెలుగుదేశం పార్టీ మండలఅధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో 50కుటుంబాలు ఆనం రామనారాయణ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకొని, పార్టీ కండువాలు కప్పుకొన్నారు. ఈ సందర్భంగా ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ జగన్ చేసే అవినీతి, అక్రమాలను దోపిడీ లను చూడలేక వైస్సార్సీపీ పార్టీ ని వీడి తెలుగుదేశం పార్టీ లోనికి వలసలు వస్తున్నారన్నారు. రాబోయేది చంద్రబాబు పరిపాలన అని ఆయన అన్నారు. పార్టీ లో చేరిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం ఇస్తామన్నారు. ఈ కార్యక్రమం లో షేక్ చాన్ బాషా, ఎస్డి. బాబు, షేక్ మౌలాలి, నెల్లూరు కోటేశ్వరరావు, మర్రిపాటి రాగయ్య, కత్తులు వెంకటయ్య, నెల్లూరు కళ్యాణ్, నెల్లూరు తిరుమలేష్, చక్రం రాజశేఖర్,షేక్ రంతుల్లా., మరియు ఎస్టీ కాలనీకి చెందిన మల్లిక సీనయ్య, ఏలూరు మస్తానయ్య, ఏలూరు మనీ, షేక్ హనీఫ్, షేక్ కరీముల్లా., మరియు దువ్వూరు కాలనీకి చెందిన అత్తిపాటి మురళి, నెల్లూరు హనుమంతు, తాంద్ర మురళి, నెల్లూరు రాంబాబు., మరియు హరిజనవాడకు చెందిన కారేటి ధనంజయ, కారేటి హేమకృష్ణ., మరియు నాయి బ్రాహ్మణ కాలనీకి చెందిన వరికుంట్ల నారాయణ., అరవపాలెం చెందిన కరకంబాకు హాజరత్, అయ్యా నెల్లూరు తిరుమల, బాణ.శ్రీనివాసులు రెడ్డి, ఆనం ప్రసాద్ రెడ్డి, గువ్వల వేణు బాలు, రామచంద్రయ్య, నెల్లూరు పెంచలయ్య, తాళ్లూరు కిషోర్, సయ్యద్ సన్నావుల్లా, సయ్యద్ హయజ్, చంద్రశేఖర్, నరసింహారావు లు పాల్గొన్నారు.

# ఆత్మకూరు నియోజకవర్గం

## తెలుగుదేశం పార్టీలో చేరిన గండ్లవేడు సర్పంచ్



ఆత్మకూరు, మేజర్ న్యూస్ :ఆత్మకూరు రూరల్ మండలం, పడకండ్ల (గండ్లవీడు) గ్రామ పంచాయతీ సర్పంచ్ మాముడూరు నరసింహులు తన అనుచరులతో శుక్రవారం వైసీపీ ని వీడి తెలుగుదేశంలో చేరారు. నరసింహులు మరియు మాముడూరు ప్రసాద్, యాదల చెన్న కృష్ణయ్య, గుర్రాల వెంగయ్య, సంఖ్య మాలాద్రి., మరియు ఎర్రబెల్లి ఎస్సీ కాలనీకి చెందిన 10 కుటుంబాలు , బర్రా వెంకటరత్నం, బర్రా నరసింహులు, ఉద్దాల పెంచలయ్య మరియు పడకండ్ల బీసీ కాలనీ కుటుంబాలు, కోమర చెంచు రామయ్య, గండ్ల వీడు బీసీ కాలనీ కుటుంబాలు , షేక్ నాయబ్ రసూల్ తదితరులు మాజీ మంత్రి, తెలుగుదేశం అభ్యర్థి ఆనం రామ నారాయణ రెడ్డి సమక్షంలో టిడిపిలో చేరారు.వీరందరికీ ఆనం రామనారాయణ రెడ్డి తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. వీరందరూ తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు సుంకర పెంచల్ చౌదరి మండల టిడిపి నాయకులు ఉలవ ఖాజావలి, కొల్లి నరసయ్యనాయుడు,మండల తెలుగుయువత అధ్యక్షుడు తలచిరు బాబు నాయుడు ల ఆధ్వర్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుండి తెలుగుదేశం పార్టీలో చేరారు.

## వధువరులను ఆశీర్వదించిన ఆనం, కొమ్మి



**ఆత్మకూరు, మేజర్ న్యూస్ :** మర్రిపాడు మండలం కేతుగుంట కు చెందిన మాజీ సర్పంచ్ మందాడి శ్రీనివాసులు నాయుడు కుమారుని వివాహా వేడుకల్లో శుక్రవారం మాజీ మంత్రి, ఆత్మకూరు నియోజకవర్గ తెలుగుదేశం అభ్యర్థి ఆనం రామ నారాయణ రెడ్డి పాల్గొన్నారు. మందాడి శ్రీనివాసులు నాయుడు (కేతిగుంట శీనయ్య)- శ్రీమతి శోభరాణి గారి కుమారుడు చి. రవితేజ -చి.ల.సౌ. వినిష ల వివాహ మహెూత్సవంలో పాల్గొని వధూవరులను ఆనం ఆశీర్వదించారు. మాజీ శాసన సభ్యులు కొమ్మి లక్ష్మయ్య నాయుడు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని వధూ వరులను ఆశీర్వదించారు.

## ఆత్మకూరులో వైసిపీ కి షాక్

## టిడిపిలో చేరిన మున్సిపల్ వైస్ చైర్మన్



**ఆత్మకూరు, మేజర్ న్యూస్ :** ఆత్మకూరు మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ సర్దార్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు.మాజీ మంత్రి వర్యులు ఆత్మకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డి షేక్ సర్దార్ కు తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. సర్దార్ తెలుగుదేశంలో చేరడంతో పట్టణంలో వైసీపీ కి గట్టి షాక్ తగిలింది.

# ఉదయగిరి నియోజకవర్గం

## ఇంటర్ ఫలితాలలో మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ




**సీతారాంపురం మేజర్ న్యూస్**:శుక్రవారం విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాలలో సీతారాంపురం ఆదర్శ పాఠశాల విద్యార్థులు మండల స్థాయిలో ప్రతిభ కనబరిచారని కళాశాల ప్రిన్సిపల్ ఎస్.ఎం. రహమాన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ఆదర్శ పాఠశాలల్లో సీనియర్ బైపీసీ విభాగంలో సీతారాంపురం ఆదర్శ పాఠశాల ద్వితీయ స్థానంలో నిలిచిందని తెలిపారు. బైపీసీ విభాగంలో కలివెల కలివెల దిజ్విత 974 మార్కులతో మండల స్థాయిలో ప్రథమ స్థానంలో వచ్చిందని ,ఎం.పీ.సీ విభాగంలో 946 మాటలతో సింగాల జస్వంత్ నిలిచాడని తెలిపారు.కళాశాలలో 23 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 18 మంది ఉత్తీర్ణత సాధించాలని తెలిపారు. జూనియర్ ఇంటర్ విభాగంలో బై.పి.సి గ్రూపు నందు ఒడ్డీపల్లి నిరోషా411 మార్కులతో మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిందని తెలిపారు., ఎం.పీ.సీ గ్రూపు నందు నేలటూరి ఎలిజిబెత్ 370 మార్కులు, సీ.ఈ.సీ.గ్రూపు నందు నాలి నాగశాలిని 372 మార్కులు సాధించిందని తెలిపారు. మండల స్థాయిలో ఆదర్శ పాఠశాలను అగ్రగామిగా నిలిచేందుకు కారకులైన పాఠశాల సిబ్బందిని ఆయన అభినందించారు.

## మేదరమెట్ల శివలీలమ్మ కి మేకపాటి పరామర్శ...



**జలదంకి, మేజర్ న్యూస్ :**-జలదంకి మండలంZPTC సభ్యురాలు శివలీలమ్మ ఇటీవల ఇంట్లో ప్రమాదవశాత్తు జరిగిన ప్రమాదము లో కాలి కి ఆపరేషన్ చేయించుకుని నెల్లూరు లో ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న ప్రియతమ ఉదయగిరి నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మేకపాటి రాజ గోపాల్ రెడ్డి శుక్రవారం నెల్లూరు లో హాస్పిటల్ కి వెళ్లి శివలీలమ్మ ని పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు.ఆయన వెంట వైసీపీ కన్వీనర్ పాలవల్లి మాలకొండా రెడ్డి, రఘురామిరెడ్డి,శ్రీధర్ రెడ్డి, చేజర్ల హరిబాబు, తదితరులు ఉన్నారు.

## బ్రాహ్మణక్రాక లో తేదేపా కి భీటలు...

**జలదంకి, మేజర్ న్యూస్ :**-జలదంకి మండలం బ్రాహ్మణక్రాక పంచాయతీ హనుమకొండ పాళెం గ్రామం నుండి నాయకులు సానా బాలకృష్ణారెడ్డి ,సానా శ్రీనివాసుల రెడ్డి, మనోహర్ రెడ్డి ల ఆధ్వర్యం లో శుక్రవారం తేదేపా పార్టీ కి చెందిన 25 ముస్లిమ్ సోదరులు కుటుంబాలు నెల్లూరు లోని వైఎస్సార్ కాంగ్రెస్ మేకపాటి కార్యాలయం లో ప్రియతమ ఉదయగిరి నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మేకపాటి రాజ గోపాల్ రెడ్డి సమక్షంలో వై సీ పి తీర్థం పుచ్చుకున్నారు.. పార్టీ లో చేరిన వారికి మేకపాటి రాజ గోపాల్ రెడ్డి కండువాలు కప్పి సాదరంగా పార్టీ లోకి ఆహ్వానిమ్చారు.. రానున్న రోజుల్లో తగిన ప్రాధన్యత కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో జలదంకి మండల పార్టీ అధ్యక్షులు పాలవెల్లి మాలకొండ రెడ్డి, రఘురామిరెడ్డి,శ్రీదర్ రెడ్డి, చేజర్ల హరిబాబు,తదితరులు పాల్గొన్నారు..

# బశినేని పల్లి సచివాలయం లో 19 మంది వాలింటర్స్ రాజీనామాలు

## జగనన్న ను మళ్ళీ ముఖ్యమంత్రి చేసుకోవడమే లక్ష్యం



**సీతారామపురం మేజర్ న్యూస్**తమకు ప్రజలకు సేవా చేసే భాగ్యం కల్పించినందుకు జగనన్నకు రుణ పడి ఉంటామని ప్రజలకు తమ ద్వారా మంచి చేసిన జగనన్న ను మళ్ళీ ముఖ్య మంత్రి చేసుకోవడం లక్ష్యం గా పనిచేసేందుకు తమ వాలింటర్స్ పదవులకు రాజీనామా చేస్తున్నట్లు బశినేనిపల్లి సచివాలయం వాలింటర్స్ పేర్కొన్నారు. వారు శుక్రవారం బశినేని పల్లి సచివాలయం లో విధులు నిర్వర్తిస్తున్న 19 మంది వాలింటర్స్ మూకుమ్మడి రాజీనామా పత్రాలను పంచాయతీ కార్యదర్శి మాల్యాద్రికి అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు వస్తే వాలింటర్స్ వ్యవస్థ రద్దు చేసి, మళ్ళీ జన్మ భూమి కమిటీలకు పెత్తనం ఇచ్చి సంక్షేమ పథకాలకు తూట్లు పొడిచి రాష్ట్రాన్ని సర్వనాశనం చేస్తారన్నారు. చంద్రబాబు వాలింటర్స్ సర్వ వినాశనానికి తొలి నుంచి కంకణం కట్టుకున్నారన్నారు.తమను గోనె సంచులు మోసే వాళ్ళని, అర్ధరాత్రి డోర్ లు తడతామని, నోటికొచ్చినట్లు తమను కించ పరిచారన్నారు. జగనన్న స్థానిక నాయకుల కంటే ప్రజలకు గొప్పగా తమకు సేవ చేసే భాగ్యం కలిగించి సమాజంలో గౌరవ, మర్యాద లు కల్పించారన్నారు.జగనన్న తమకు చేసిన మేలును ఎన్నటికీ మర్చి పోలేమని ఆయనకు రుణ పడి ఉంటూ మళ్ళీ జగన్నను ముఖ్యమంత్రి చేసుకునేందుకు శ్రాయ శక్తులా కృషి చేయడానికి వాలింటర్స్ పదవులను తునప్రాయంగా విడిచి పెడుతున్నామన్నారు.రానున్న ఎన్నికలలో స్థానిక పార్టీ నాయకులు తో కలిసి ఎన్నికల ప్రచారాల్లో పాల్గొని మండల కన్వీనర్ చింతం రెడ్డి సుబ్బారెడ్డి, ఎంపీపీ చింతం రెడ్డి పద్మావతి ఆధ్వర్యంలో ఉదయగిరి ఎమ్మెల్యే గా మేకపాటి రాజగోపాల్ రెడ్డిని, ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి గెలుపునకు శక్తి వంచనా లేకుండా కృషి చేస్తానన్నారు.

## ప్రతిభ చాటిన నేతాజీ విద్యార్థులు




**వింజమూరు మేజర్ న్యూస్** వింజమూరులోని నేతాజీ వికాస్ జూనియర్ కళాశాల విద్యార్థులు శుక్రవారం విడుదలైన ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలలో తమ ప్రతిభను చాటారు సీనియర్ ఇంటర్మీడియట్లో కె సింధు 1000 కి 980 మార్కులు బి మణిపూజిత 976 జి మధుసూదన్ 976 ఆర్ రుచిత 975 పి ప్రహర్ష 973 మార్కులు సాధించారు అలాగే బైపిసి నందు ఎస్ డి లతీఫా 933 మార్కులు సాధించి తమ ఘనతను నిరూపించుకున్నారు అదేవిధంగా జూనియర్ ఇంటర్ విద్యార్థులు సిహెచ్ జస్వంత్ 470 మార్కులకు 464 మార్కులు కే మనోజ్ కుమార్ 462 మార్కులు పి భవ్య శ్రీ 459 మార్కులు ఎం వెంకట అనుష్క 458 మార్కులు షేక్ మహమ్మద్ ఆసిఫ్ 431 మాత్రమే సాధించి తమ ప్రతిభను చాటారు ఈ విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ కె.వి రత్నం యాజమాన్యం బోధన సిబ్బంది అభినందించారు

## శ్రీ వివేకానంద ఇంటర్ విద్యార్థుల ప్రతిభ



**వింజమూరు మేజర్ న్యూస్** వింజమూరులోని శ్రీ వివేకానంద జూనియర్ కళాశాల విద్యార్థులు శుక్రవారం వెలువడిన ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలలో విజయదుందుభి మోగించారు సీనియర్ ఇంటర్ విద్యార్థులు యువరాజ్ డి యువరాజ్ వెయ్యి మార్కులకు 986 మార్కులు ఎన్ వెంకటేశ్వర్లు 984 పి మోక్ష శ్రీ 984 జి జైకౌశిక్ రెడ్డి 981 మార్కులు అదేవిధంగా బైపీసీ నందు ఎస్ గౌతమి 942 మార్కులు దశరథరామిరెడ్డి 924 మార్కులను సాధించారు అలాగే జూనియర్ ఎంపీసీ నందు 470 మార్కులకు ఎస్వీ నందకిషోర్ 463 ఎస్ స్రవంతి 459 ఎన్ లక్ష్మి 459 వి ధనుష్ 458 మార్కులను సాధించి తమ ప్రతిభను చాటారు వీరిని కళాశాల ప్రిన్సిపాల్ మద్దూరు గోపాల్ రెడ్డి అధ్యాపక బృందం అభినందించారు

## రెండు కుటుంబాల మధ్య ఆస్తి వివాదం



**వింజమూరు మేజర్ న్యూస్** వింజమూరు పంచాయతీ పరిధిలోని కోకా వారి పాలెం నందు శుక్రవారం రెండు దాయాది కుటుంబాల మధ్య ఆస్తి విషయమై వివాదం రేగింది ఈ వివాదంలో పల్లాపు అంకయ్యకు తలపై బలమైన రక్త గాయం అయింది వివరాల్లోకి వెళ్ళగా పల్లాపు అంకయ్య తన తల్లి లక్ష్మమ్మకు సంబంధించిన ఒక ఎకరా 40 సెంట్లు పొలం ఉండగా సదరు పొలంలోకి దారి లేకుండా పల్లాపు రామయ్య చేయడంతో ఇదే విషయమై గతంలో అనేకమార్లు వివాదాలు జరిగినాయి ఈ క్రమంలో శుక్రవారం పల్లాపు అంకయ్య తన ఇంటి నుండి వింజమూరుకు వస్తుండగా పల్లాపు రామయ్య విష్ణు అంకయ్య బైకును ఆపి విషయాన్ని మాట్లాడుకుంటూ మాట మాట పెరిగి అంకయ్య పై దాడికి దిగారు దాంతో అంకయ్య ఒక తలపై బలమైన తీవ్రత గాయం కావడంతో వింజమూరులోని సిహెచ్ సి కి తీసుకురాగా డాక్టర్ మధు మోహన్ శ్వేత బిందు ప్రాథమిక చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం నెల్లూరు తరలించారు ఈ విషయంపై ఎస్సై సిహెచ్ కోటిరెడ్డి కేసు నమోదు చేసి దాడికి పాల్పడిన వారిని అరెస్టు చేసి కోర్టుకు హాజరు పరిచినట్లు ఎస్సై తెలిపారు

## జనం మద్దతు జగన్ ప్రభుత్వానికే -మాజీ ఎంపీ మేకపాటి



**మర్రిపాడు మేజర్ న్యూస్:**రాష్ట్రంలో సంక్షేమ పాలన అందించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వానికే ప్రజల మద్దతు ఉందని, ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన వైఎస్ జగన్ నే ప్రజలు మళ్లీ సీయంగా చూడాలని కోరుకుంటున్నారని నెల్లూరు పార్లమెంట్ మాజీ సభ్యులు మేకపాటి రాజమోహన్ రెడ్డి అన్నారు. ఆయన శుక్రవారం సాయంత్రం మండలంలోని బ్రాహ్మణపల్లి బీసీ కాలనీలో రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజలతో మమేకమయ్యారు. తమ కుటుంబం ఇదే ప్రాంతంలో ఉంటూ అభివృద్ధికి సహకారం అందించిన విషయాలను, తమ చిన్ననాటి పరిచయాలను గుర్తు చేసుకున్నారు. ప్రజలను పేరుపేరున వలకరిస్తూ యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైఎస్సార్సీపీ నుంచి నెల్లూరు పార్లమెంట్ సభ్యునిగా ఎంపీ విజయసాయిరెడ్డి, ఆత్మకూరు ఎమ్మెల్యేగా తమ కుమారుడు మేకపాటి విక్రమ్ రెడ్డిలు పోటీ చేస్తున్నారని, ప్రతి ఒక్కరూ తమ విలువైన ఓటును వృదా చేసుకోకుండా సంక్షేమాన్ని అందించిన జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వానికి వేసి ఆశీర్వదించాలని కోరారు. ఎన్నికల సమయంలో చుట్టపుచూపుగా వచ్చే వాళ్లందరూ ఇప్పుడు కలసికట్టుగా వస్తున్నారని, అలాంటి వారిని నమ్మితే ప్రజలకు కష్టాలు తప్పవని అన్నారు. దివంగత మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డిని రెండుసార్లు ఆత్మకూరు నియోజకవర్గ ప్రజలు ఆశీర్వదిస్తే ఆయన అభివృద్ధి చేసేందుకు మార్గం వేశారని, ఆయన స్థానంలో వచ్చిన మేకపాటి విక్రమ్ రెడ్డి మార్గంలో నడిచి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తాడని పేర్కొన్నారు.

# నెల్లూరు రూరల్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి షాక్

-వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా

- కోటంరెడ్డి సమక్షంలో టీడీపీలో చేరిక



నెల్లూరు (మేజర్ న్యూస్)వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా సంయుక్త కార్యదర్శి పెరుమాళ్ళ పద్మజా యాదవ్ ఆ పార్టీకి రాజీనామా చేశారు. శుక్రవారం నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఉడతా శైలజా యాదవ్, అనుపమ, అనురాధ, హరిత, దేవరాల భార్గవి, బుజ్జమ్మ, పద్మావతమ్మ, ముంతాజ్, శ్రీనివాస అఖిల్, సునీల్, దేవరాల హరి కృష్ణ తదితరులతో వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి, టిడిపి నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, మాజీ మేయర్ నందిమండలం భానుశ్రీ తెలుగుదేశం పార్టీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి సమక్షంలో టిడిపిలో చేరారు వారికి పార్టీ కండువా వేసి కోటంరెడ్డి సోదరులు తెలుగుదేశం పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈసందర్భంగా కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ పద్మజా యాదవ్ ఎక్కడ ఏ పార్టీలో ఉన్నా అంకితభావంతో పనిచేసే అలవాటు ఉందన్నారు. ఈరోజు తెలుగుదేశం పార్టీ కూటమి అధికారంలోకి రావాలని, చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని రాష్ట్ర ప్రజల ఆకాంక్ష అని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఇలాంటి కష్టం చేసే నాయకులు తెలుగుదేశం పార్టీలోకి రావడం నాకు మరింతగా అండగా ఉంటారని భావిస్తున్నానని ఆయన అన్నారు. నెల్లూరు రూరల్ వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డబ్బు ఉందనే అహంతో చాలామందిని దూరం చేసుకుంటున్నాడని పద్మజా యాదవ్ ధ్వజమెత్తారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో పిలిస్తే పలికే ఎమ్మెల్యే ఎవరైనా ఉన్నారంటే అది కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డేనని ఆమె పేర్కొన్నారు. నెల్లూరు రూరల్ వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ తరపున పోటీచేసే అభ్యర్థి ఎప్పుడు ఎక్కడ ఉంటాడో తెలియదని, అలాంటి వారు మనకు పనికిరారని, శ్రీధర్ అన్న లోకల్. 24 %ఇ% 7 నెల్లూరు రూరల్ లోనే ఉంటారని ఆమె పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ తరపున నెల్లూరు పార్లమెంటు సభ్యులుగా పోటీ చేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి అలాగే నెల్లూరు రూరల్ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి గెలుపుకోసం కృషి చేస్తానని పద్మజా యాదవ్ తెలిపారు.

# పార్క్ ల్ని అభివృద్ధి చేసింది నేనే...

- జిమ్, కరాటే, స్కేటింగ్ ఇలా ఎన్నో వసతులు ఏర్పాటు చేశా
- 2014లో వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వమే
- రాగానే...చిల్డ్రన్స్ పార్క్ తోపాటు...నెల్లూరులోని పార్క్ లన్నింటిని సుందరంగా తీర్చిదిద్దుతా
- వాకర్స్ కి, ప్రజలకి హామీ ఇచ్చిన మాజీ మంత్రి, నెల్లూరుసిటీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ



నెల్లూరు సిటీ (మేజర్ న్యూస్)నెల్లూరు నగరంలోని చిల్డ్రన్స్ పార్కులో మాజీ మంత్రి, నెల్లూరుసిటీ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ, నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలు టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్లపాక అనూరాధలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా వాకర్స్ సభ్యులు, పలువురు వాకర్స్ వారిని శాలువాలతో ఘనంగా సత్కరించారు. వీపీఆర్, నారాయణలు పార్క్ లో పర్యటిస్తూ... జిమ్ చేసి... షటిల్ ఆడి... వాకర్స్ తో కాసేపు సరదాగా గడిపారు. ఈ క్రమంలో వాకర్స్ ...వారి దృష్టికి పలు సమస్యలను తీసుకువచ్చారు. ఖచ్చితంగా తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే...చిల్డ్రన్స్ పార్క్ లో నెలకొని ఉన్న సమస్యలన్నింటిని పరిష్కరించి ఇంకా మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని వాకర్స్ కి వారు హామీ ఇచ్చారు. రానున్న ఎన్నికల్లో మీ అందరి సహకారం మాకు ఎంతో అవసరమని...ప్రతీ ఒక్కరూ సైకిల్ గుర్తుకి ఓటేసి... నన్ను ఎమ్మెల్యేగా, ఎంపీగా వేమిరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని వాకర్స్ ని అభ్యర్థించారు. అనంతరం డాక్టర్ పొంగూరు నారాయణ మీడియాతో మాట్లాడారు. ఈ రోజు నెల్లూరులోని చిల్డ్రన్స్ లో పర్యటిస్తూ... వాకర్స్ అందరిని కలుసుకొని... మీ అందరి అమూల్యమైన ఓటును...సైకిల్ గుర్తుకి వేయాలని...నన్ను ఎమ్మెల్యేగా, వేమిరెడ్డిని ఎంపీగా ఆశీర్వదించాలని కోరడం జరిగిందన్నారు. 2014 నుంచి 2019 వరకు టీడీపీ ప్రభుత్వంలో...చిల్డ్రన్స్ పార్క్ ని సందర్శించడం జరిగింది...ఆ సమయంలో పార్క్ కమిటీ సభ్యులందరూ జిమ్ సౌకర్యం కావాలని కోరడం జరిగిందన్నారు. వెంటనే అధికారులతో మాట్లాడి...మగవారికి సపరేట్ గా...ఆడవారికి సపరేట్ గా జిమ్ సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగింది గుర్తు చేశారు. అదే విధంగా పిల్లల కోసం స్కేటింగ్, వాళ్లు అడిగిన ప్రతీ ఒక్కటి చేశామని చెప్పారు. ఒక్కప్పుడు నెల్లూరులో చిల్డ్రన్స్ పార్కు, గాంధీ పార్కులు మాత్రమే ఉండేవన్నారు. మిగతా స్థలాల్లో పందులు, కుక్కులు తిరుగుతూ ఉండేవన్నారు. ఆ సమయంలో అధికారులతో మాట్లాడి అసలు నెల్లూరు నగరంలో ఎన్ని పార్కులు స్థలాలు ఉన్నాయో చెప్పాలని కోరామన్నారు. వెంటనే వారితో చర్చించి...సుమారు 80 పార్కులను మంజూరు చేయడం జరిగిందన్నారు. వాటన్నింటిని కూడా అధికారులు చొరవ తీసుకొని పూర్తి చేశారన్నారు. అదే విధంగా చిల్డ్రన్స్ పార్క్ లోని కరాటే స్థలాన్ని డెవలప్ చేస్తానన్నారు. ప్రజలందరూ సైకిల్ గుర్తుకి ఓటేసి... నన్ను ఎమ్మెల్యేగా, ఎంపీగా వేమిరెడ్డిని గెలిపించాలని అభ్యర్థించారు. కేంద్రం నుంచి వీపీఆర్, రాష్ట్రం నుంచి నేను పెద్ద మొత్తంలో నిధులు తీసుకువచ్చి... చిల్డ్రన్స్ పార్క్ తోపాటు... నెల్లూరు నగరంలోని పార్క్ ల రూపురేఖలు మారుస్తామని వాకర్స్ కి, ప్రజలకి నారాయణ హామీ ఇచ్చారు. వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడారు. నారాయణతో కలిసి చిల్డ్రన్స్ పార్క్ కి వచ్చి వాకర్స్ కలుసుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. 2019 నుంచి ఇప్పటి వరకు పార్క్ లో ఏ అభివృద్ధి జరగలేదని వాకర్స్ చెప్పడం జరిగిందన్నారు. నారాయణ అంటేనే ఓ బ్రాండ్ అని కొనియాడారు. నెల్లూరులో అభివృద్ధి జరిగిందంటే అది ఒక్క నారాయణ వల్లేనని స్పష్టం చేశారు. 2014 నుంచి 2019 వరకు టీడీపీ ప్రభుత్వంలో నారాయణ ఎన్నో అభివృద్ధి పనులు చేశారన్నారు. దాని తరువాత వచ్చిన ప్రభుత్వం వాటిని మధ్యలోనే ఆపేసిందన్నారు. కేవలం రెండు నెలలు మాత్రమే అందరూ ఓపిక పట్టాలని...వచ్చేది మన ప్రభుత్వమేనని...సీఎంగా చంద్రబాబునాయుడు, ఎమ్మెల్యేగా గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. నారాయణ అధికారంలోకి రాగానే నెల్లూరు రూపురేఖలన్నీ మారుతాయని...అందుకు నా వంతు పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ప్రజలందరూ రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుకి ఓటేసి... ఎమ్మెల్యేగా నారాయణను, ఎంపీగా నన్ను భారీ మెజారిటీతో గెలిపించాలని వాకర్స్ ని వేమిరెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, వాకర్స్ తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ ఎంపీ అభ్యర్థి (వి పి ఆర్) బంధువు కలవకూరు శ్రీనివాసులు రెడ్డి వైసీపీలో చేరిక

- ఆదాల ప్రభాకర్ రెడ్డి విజయానికి కృషి



నెల్లూరు (మేజర్ న్యూస్) తెలుగుదేశం పార్టీ ఎంపీ అభ్యర్థి(వి పి ఆర్) అన్న వేమిరెడ్డి కోటిరెడ్డి బామ్మర్ది, జిల్లా సీనియర్ రాజకీయ నాయకులు కలవకూరు శ్రీనివాసులు రెడ్డిలి రూరల్ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డిని కలిసి తన సంపూర్ణ మద్దత్తును ప్రకటించారు. తన తోటి తన మిత్రబృందంతోను వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డికి పరిచయం చేసి, రానున్న ఎన్నికల్లో తామందరం ఏకతాటిపై సమిష్టిగా వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి భారీ విజయానికి కృషి చేస్తామని ఈ సందర్భంగా కలవకూరు శ్రీనివాసులు రెడ్డి స్పష్టం చేశారు. . పార్టీలో వారందరికీ పార్టీ అండగా ఉండి భవిష్యత్తులో అన్ని విధాల గౌరవప్రదమైన, సముచితమైన స్థానాన్ని కల్పించడం జరుగుతుందని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ ఎన్నికల్లో నమ్మకద్రోహులకు గుణపాఠం చెప్పే విధంగా నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసేందుకు తామందరం సమిష్టిగా కలిసి కృషి చేయడం జరుగుతుందని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డికి స్వచ్ఛందంగా మద్దత్తు పలికిన కలవకూరు శ్రీనివాసులు రెడ్డి, ఎల్ ఎస్ ఆర్, సైకిల్ షాప్ కుమార్ అన్న తదితరులు స్పష్టం చేశారు.లి ఈ కార్యక్రమంలో నగర మేయర్ పోట్లూరు స్రవంతి జయవర్ధన్, నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, నియోజకవర్గం పరిశీలకులు మల్లు సుధాకర్ రెడ్డి, కార్పొరేటర్ టి. అశోక్ కుమార్, పార్టీ సీనియర్ నాయకులు పుట్ట విజయ్ కుమార్ రెడ్డి, జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వేలూరు శివ సునీల్ రెడ్డి, నియోజకవర్గంలో పరిశీలకులు మల్లు సుధాకర్ రెడ్డి, వేణుంభాకం సుధాకర్ రెడ్డి, జార్జి, వెంకట్ రెడ్డి రామకృష్ణారెడ్డి, క్లస్టర్-1 అధ్యక్షులు ముడియాల రామిరెడ్డి, జే సి ఎస్ కన్వీనర్ దారా వంశీ, జిల్లా అధికార ప్రతినిధి లంక రామ శివారెడ్డి, లేబూరు పరమేశ్వరరెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు స్వర్ణ వెంకయ్య, పొట్లూరు జయవర్ధన్, పాల్గొన్నారు.

# కావలి నియోజకవర్గం

## టిడిపి పార్టీ గెలుపే ధ్యేయంగా ఇంటింటి ప్రచారం.



బోగోలు మేజర్ న్యూస్:- బోగోలు మేజర్ పంచాయితీ పరిధిలో కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ జనసేన బిజేపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గెలుపే ధ్యేయంగా తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా చేయాలని బోగోలు మండలంలో టిడిపి బిజెపి జనసేన పార్టీ నాయకులు బోగోలు మండలంలో ఇంటిటా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ, చిలకపాటి వెంకయ్య, 'గనిపనేని, నాగరాజు నాయుడు , మరియు మేకల, వెంకటేశ్వర్లు, పుచ్చకాయల , రమేష్, ఎస్ ఎస్ యాదవ్ , మద్దిబోయిన, పులి, వెంకట స్వామి, పోతల, సీనయ్య, ఎస్ వెంకట్రావు, గదుగ్గిరాల వీరంబట్లు, మాజీ వార్డు నెంబర్ . పార్వతమ్మ ,ఆవుల, సురేష్ , బంకా ఫిలిప్, జి సంజయ్, బత్తల, రాజ్ కుమార్, , చింతపల్లి,సుబ్బారావు, 'అరుణమ్మ, హరీష్ బీ మనీ, కే వెంకటేశు, లారెన్స్, అగస్టీన్, అరుణ్, నవీన్,మరియు కార్యకర్తలతో కలిసి టిడిపి మేనిఫెస్టో నీ ఇంటింటికీ తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు.

## గెలిపే ధ్యేయంగా మాలేపాటి సుబ్బానాయుడు ఎన్నికల ప్రచారం.



దగదర్తి మేజర్ న్యూస్ :-దగదర్తి పంచాయతీలోని మిక్సెడ్ కాలనీలో శుక్రవారం కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు మాలేపాటి సుబ్బానాయుడు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. మిక్సెడ్ కాలనీలోని ప్రజలు పెన్షన్లకు, చంద్రన్న బీమా వంటి పథకాలకు నిరాశ్రయులుగా ఉన్న విషయాన్ని గమనించి తెలుగుదేశం పార్టీని గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని స్థానికులకు తెలియజేశారు. ఎంపీ అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ని, ఎమ్మెల్యే అభ్యర్థిగా కావ్య కృష్ణారెడ్డి ని గెలిపించి, నారా చంద్రబాబునాయుడు గారిని ముఖ్యమంత్రిగా చేసుకోవాలని తెలియజేశారు. ప్రతీ ఒక్కరికీ టిడిపి చేసిన అభివృద్ధిని, చేయబోయే సంక్షేమాన్ని తెలుపుతూ కరపత్రాలను పంచిపెట్టారు.

## శివ సాయి కళాశాల విద్యార్థి ప్రభంజనం





కలువాయ మేజర్ న్యూస్ ఈ రోజు ప్రకటించిన ఇంటర్ పరీక్ష ఫలితాల్లో శివ సాయి జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం. కొనసాగిందని కళాశాల ప్రిన్సిపాల్ నరేంద్ర తెలిపారు. చుట్టుపక్కల ఉన్న ఐదు మండలాల పరిధిలో ప్రథమ స్థానం లో ఉందని తెలిపారు. కలువాయి, చేజర్ల, పొదలకూరు, రాపూరు, అనంతసాగరం మండలాల్లో పరీక్షా ఫలితాలలో ముందజ లో ఉందన్నారు. అలాగే ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో కవిత 1000 గాను 975 మార్కులు సాధించి మండల స్థాయిలో ప్రథమ స్థానం లో నిలిచిందినని తెలిపారు . అదే విధంగా ప్రథమ సంవత్సర ఫలితాల్లో గ్రీష్మ 470 కి గాను 430 మార్కులు సాధించి కళాశాల ప్రథమ స్థానములో నిలిచిందన్నారు .ఇంతటి అద్భుతమైన ఫలితాలను సాధించిన విద్యార్థులనుఅధ్యాపక సిబ్బంది అభినందించారు. అలాగే కళాశాల అధ్యాపకులకు మరియు తల్లితండ్రులు లకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# సర్వేపల్లి నియోజకవర్గం

## మండలమంతా ఒకే మాట... విజ్ఞాన్ వైపే

### ఇంటర్ ఫలితాల బాట

### ఇంటర్ లో "విజ్ఞాన్" విద్యార్థుల విజయకేతనం



**పొదలకూరు (సూర్య) మేజర్ న్యూస్..** ఇంటర్మీడియట్ ప్రథమ ,ద్వితీయ సంవత్సరాలకు సంబంధించి శుక్రవారం విడుదలైన ఫలితాలలో తమ విద్యార్థులు విజయ కేతనం ఎగురవేశారని పొదలకూరు లోని విజ్ఞాన్ జూనియర్ కాలేజీ నిర్వాహకులు పేర్కొన్నారు. ప్రథమ సంవత్సరం ఫలితాల్లో ఎంపీసీ గ్రూపులో ఎస్.కార్తీక్ 470 మార్కులకు గాను 460 మార్కులు సాధించి మండల ప్రథమ స్థానంలో నిలిచాడు. అలాగే ఎంపీసీ గ్రూప్ నందు ఎస్.కే సమీర్ 459 మార్కులతో మండల ద్వితీయ స్థానం సాధించగా ఎం.వీ పుష్పలత 454 మార్కులతో కాలేజీ తృతీయ, 452 మార్కులతో టీ.కార్తీక్ చతుర్ద స్థానాలు కైవసం చేసుకున్నారు. . బై పి సి గ్రూప్ నందు ఎన్. జాహ్నవి 440 మార్కులకు గాను 414 మార్కులతో మండల ప్రథమ స్థానం పొందింది.సీఇ సీ గ్రూపులో వి.వెంకట అభిషేక్ 500 మార్కులకుగాను 442మార్కులతో కాలేజీ ఫస్ట్ గా సాధించాడు.ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీ గ్రూపు నందు ఎస్.వర్షిత 1000 మార్కులకు గాను 950 మార్కులతో, షేక్.షర్మిల, వి.శ్రీజ 935 మార్కులతో కాలేజీ ప్రథమ, ద్వితీయ స్థానాలను కైవసం చేసుకున్నారు. ఘన విజయం సాధించిన విద్యార్థులను కళాశాల యాజమాన్యం కాలేజీలో ఏర్పాటు చేసిన ఒక సమావేశంలో అభినందించింది. ఈ సందర్భంగా విజేతలైన విద్యార్థులు మాట్లాడుతూ కళాశాల యాజమాన్యం ప్రోత్సాహం, అధ్యాపకుల అంకిత భావంతో కూడిన చక్కటి విద్యా బోధనతో తాము ఈ ర్యాంకులు సాధించ గలిగామని తెలిపారు. కళాశాల నిర్వాహకులు మాట్లాడుతూ తమ విద్యార్థులు మండల స్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించడం గర్వకారణంగా ఉందన్నారు. ఉత్తమ ఫలితాలతో తమ కాలేజీ అభివృద్ధికి సహకరిస్తున్న విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ ఎం.సుధాకర్ రెడ్డి, ప్రిన్సిపాల్ ఎ.సుబ్బారావు, డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ జీ.ఎన్ రెడ్డి,అకడమిక్ ఇన్ ఛార్జ్ కృష్ణ, ఏ.చంద్రశేఖర్ అధ్యాపకులు పాల్గొన్నారు.

## బ్రహ్మ దేవం గిరిజన కాలనీలో శృతి రెడ్డి ప్రచారం.



**ముత్తుకూరు ,ఏప్రిల్ 12( మేజర్ న్యూస్)** బ్రహ్మ దేవం గిరిజన కాలనీలో శుక్రవారం సాయంత్రం సోమిరెడ్డి శృతి రెడ్డి ఎన్నికల ప్రచారాన్ని చేశారు. సర్వేపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికి మద్దతు తెలుపుతూ ప్రతి ఒక్కరు సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం చేశారు. ఈ ప్రచారంలో ఆమె వెంట అధిక సంఖ్యలో మహిళలు నడిచారు. సైకిల్ గుర్తుకు ఓటు వేస్తే అభివృద్ధి పలాలు ఏ విధంగా అందుతాయి అనే విషయాన్ని తెలియజేస్తూ కాలనీవాసులతో మమేకమై ఓట్లు అభ్యర్థించారు. నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా సేవ చేస్తున్న తన మామ సోమిరెడ్డికి ఓట్లు వేయాలన్నారు. ఇంటింటి ప్రచారంలో ప్రతి ఒక్కరిని ఆమె ఆప్యాయతగా పలకరించారు. అదేవిధంగా కోమటిగుంట , గోవింద రెడ్డి పాలెం గ్రామాల్లోప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కొత్తపల్లి రమేష్ కుమార్, విష్ణువర్ధన్ రావు, మైనార్టీ అధ్యక్షులు షేక్ అలిముత్తు , పార్టీ నాయకులు సతీష్ నాయుడు ,మధు ,మాజీ ఎంపీపీ దీనయ్య , పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# వైకాపా పాలనలోనే ధాన్యం ధరలు అధికం.

### పిడతా పోలూరు ఎన్నికల ప్రచారంలో వైకాపా అభ్యర్థి కాకాణి.



**ముత్తుకూరు ఏప్రిల్ 12( మేజర్ న్యూస్)** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పరిపాలనలో రైతులకు సంబంధించిన ధాన్యానికి అధిక ధరలు చెల్లించామని గిట్టుబాటు ధర కల్పించిన ఘనత ప్రభుత్వానికి ఉందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, నియోజకవర్గ వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి కాకాణి గోవర్ధన్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని పిడతా పోలూరు గ్రామపంచాయతీలో ఆయన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. స్థానిక వైకాపా నాయకులు పోలిరెడ్డి చిన్నపరెడ్డి, మాజీ ఎంపిటిసి సభ్యులు మేకల రామయ్య యాదవ్, మేకల రమేష్ యాదవ్ కార్యక్రమాల ఏర్పాట్లను పర్యవేక్షణ చేశారు. ఆముదాలపాడు, కట్ట కింద వడ్డీ పాలెం, గిరిజన కాలనీలు , వడ్డి పాలెం , దుత్తపాడు, పల్లెపాడు దిన్నే , తదితర గ్రామాల్లో ప్రచారం సాగింది. ఈ సందర్భంగా కాకాణికి జనం జేజేలు పలికారు. కర్పూర హారతులు, పూల వర్షం కురిపించారు. ఈ సందర్భంగా ప్రచారంలో మంత్రి కాకాణిమాట్లాడారు. కరోనా కష్టకాలంలో గ్రామాల వైపు కన్నెత్తి చూడని మాజీమంత్రి సోమిరెడ్డి ఎన్నికల సమయంలో ఓట్లు అడగడం ఆశ్చర్యకరంగా ఉందన్నారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పరిపాలనలో రుణమాఫీ చేస్తామని చెప్పి మోసం చేసిన నాయకుడని ఆయన విమర్శించారు. కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లో నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో సుమారు మూడు కోట్ల రూపాయలు విలువ చేసే నిత్యవసర వస్తువులు పంపించేశామని ఆ పుణ్యం, ఫలం వైకాపా ప్రభుత్వానికి వస్తుందని మంత్రి పేర్కొన్నారు. సర్వేపల్లి నియోజకవర్గం తిరుపతి జిల్లాలో కలపకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ తో మాట్లాడి న్యాయం చేకూర్చామని అలాంటి పరిస్థితుల్లో మాజీ మంత్రి సోమిరెడ్డి పోరాటాలు ఎందుకు చేయలేదని కాకాణి ప్రశ్నించారు. సహచర ఎమ్మెల్యేలు, మంత్రులు సర్వేపల్లి విషయంలో తనకు అనుకూలంగా మాట్లాడి మంత్రి పదవి చేజారుతుందని సర్వేపల్లి విషయం వదిలేయండి అంటూ చెప్పినప్పటికీ నియోజకవర్గమే ముఖ్యమని చెప్పినట్లు పేర్కొన్నారు. అధికారంలో ఉన్నప్పుడు సోమిరెడ్డి నాన్ ఫిషర్మెన్ ప్యాకేజీ ఎందుకు ఇవ్వలేకపోయారని ఇప్పుడు ప్యాకేజీ ఇస్తామంటూ చెప్పడం సిగ్గు కాదా అంటూ మంత్రి కాకాణినిలదీశారు. నేడు రైతాంగం పుట్టి ధాన్యాన్ని 24 వేల రూపాయలు అమ్ముకుంటున్నారని మీ హయాంలో ఇంత ధర పలికిందా అంటూ మాజీ మంత్రి సోమిరెడ్డి ని ప్రశ్నించారు. మోసాలు చేసే చంద్రబాబుకు ఓట్లు వేయకుండా ఇచ్చిన హామీలు నెరవేర్చే వైయస్ జగన్ కు ఓట్లు వేయాలన్నారు. రెండు బటన్ లు నొక్కి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైకాపా అధ్యక్షులు మెట్ట విష్ణువర్ధన్ రెడ్డి, ఎంపీపీ సుగుణ, కృష్ణపట్నం ఉప సర్పంచ్ రాగాల వెంకటేశ్వర్లు , గ్రామ సచివాలయాల కన్వీనర్ శివప్రసాద్, బ్రహ్మ దేవం మాజీ సర్పంచ్ సుబ్రహ్మణ్యం , వ్యవసాయ సలహా మండలి చైర్మన్ చెంగారెడ్డి , పార్టీ కార్యకర్తలు స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పార్లపల్లి లో సోమిరెడ్డి కి బ్రహ్మారథం

### -ఇంటింట ప్రచారం లో అపూర్వ స్వాగతం

### -అభివృద్ధి చేశా ఆదరించండంటూ సోమిరెడ్డి విజ్ఞప్తి



**పొదలకూరు (సూర్య) మేజర్ న్యూస్..**సర్వేపల్లి నియోజకవర్గం పార్లపల్లి లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కి అక్కడి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. శుక్రవారం పొదలకూరు మండలం పార్లపల్లి, చెర్లోపల్లి గ్రామాలాల్లో సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అయన కుమారుడు సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తో కలిసి ఇంటింట ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు సోమిరెడ్డి కి మంగళహారతులు పట్టి, పూలమాలలు వేసి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం సోమిరెడ్డి మాట్లాడుతూ మరో సారి పొరపాటున వైసీపీ కి ఓటు వేసినట్లయితే జగన్ రాష్ట్రాన్ని, కాకాణి గోవర్ధన్ రెడ్డి సర్వేపల్లిని హెూల్ సేల్ గా అమ్మేస్తారని ఆరోపించారు. రాష్ట్రం, తమ ప్రాంతం అభివృద్ధి చెందాలంటే టీడీపీ కి ఓటు వేసి ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. కాగా పార్లపల్లి గ్రామానికి చెందిన నీలి వెంకటేశ్వర్లు, నీలి సుధాకర్ లు సోమిరెడ్డి సమక్షంలో వైసీపీ ని వీడి టీడీపీ లో చేరారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు తలచీరు మస్తాన్ బాబు, పార్లపల్లి సర్పంచ్ గూడూరు ప్రసన్న, ఉపసర్పంచ్ అన్నలూరు చెన్నకృష్ణమనాయుడు, గ్రామ నాయకులు వెన్నపూస రాజశేఖర్ రెడ్డి, కాకులూరు పెంచలయ్య, గూడూరు సీతారామయ్య, గూడూరు శ్రీనివాసులు, నాగేళ్ళ వెంకటేశ్వర్లు, వర్ధినేని రమణయ్య నాయుడు, గుడి సుధీర్, కోటంరెడ్డి సాయి తదితరులు పాల్గొన్నారు

# ఇంటర్ లో మెరిసిన ఆణిముత్యం..

### ఫస్టియర్ లో 470 మార్కులు గాను..

### 460 మార్కులతో మండల ప్రథమ స్థానం..



**పొదలకూరు (సూర్య) మేజర్ న్యూస్.** తల్లిదండ్రులు చిరుద్యోగులు. అయితే నేం... ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్ లో ఆ విద్యార్థి ఉత్తమ మార్కులు సాధించి శభాష్ అనిపించుకున్నాడు. పొదలకూరు విజ్ఞాన్ జూనియర్ కాలేజీకి చెందిన ఎస్ కార్తీక్ 470 మార్కులకు గాను 460 మార్కులు సాధించి మండల ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నాడు. పొదలకూరు పంచాయతీ పరిధిలోని టీచర్స్ కాలనీకి చెందిన ఎస్పీ శ్రీనివాసులు, సుబ్బలక్ష్మి దంపతుల కుమారుడు ఎస్ కార్తీక్ పొదలకూరులోని విజ్ఞాన్ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం పరీక్షల ఫలితాల్లో ఈ విజయం సాధించి పలువురి మన్ననలు పొందాడు. కార్తీక్ తండ్రి శ్రీనివాసులు ఫోటోల, వీడియోల మిక్సింగ్ పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. తల్లి సుబ్బలక్ష్మి ఓ ప్రైవేట్ పాఠశాలలో టీచర్ గా పని చేస్తోంది. ఇంజనీర్ కావడం తన లక్ష్యమని కార్తీక్ తెలిపాడు.

# నాన్న మాటిస్తే.... నెరవేరుస్తారు

### వినూత్న రీతిలో మంత్రి కుమార్తె పూజిత ప్రచారం.



**ముత్తుకూరు, ఏప్రిల్ 12 (మేజర్ న్యూస్)** నాన్న మాట ఇస్తే నెరవేరుస్తారని రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తండ్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి విజయం సాధించే విధంగా ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి ప్రజలు గెలిపించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి కుమార్తె కాకాణి పూజిత ఓటర్లకు పిలుపునిచ్చారు. శుక్రవారం సాయంత్రం ముత్తుకూరు గ్రామపంచాయతీ పరిధిలో బలిజ పాలెం, చలివేంద్రం గ్రామాల్లో మూడో రోజు ఎన్నికల ప్రచారాన్ని ఆమె నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి ఫ్యాన్ గుర్తు కరపత్రాలు పంపిణీ చేశారు. ఎన్నికలు చాలా కీలకమైనవని కచ్చితంగా ప్రజలు వైకాపాను గెలిపించాలన్నారు. సర్వేపల్లి నియోజకవర్గం వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న కాకాణి భారీ మెజార్టీ సాధించాలన్నారు. ఫ్యాన్ గుర్తుకే ఓట్లు వేస్తామంటూ ఓటర్లు ఆమెకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మెట్ట విష్ణువర్ధన్ రెడ్డి, ఎంపీపీ సుగుణమ్మ, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మేకపాటి కోటకు బీటలు......

తో వైస్సార్సీపీ నుంచి తెలుగుదేశం పార్టీ లోకి వలసల ఊపు అందుకుంది. నియోజకవర్గం లో సంగం, ఏ ఎస్. పేట, ఆత్మకూరు, చేజర్ల, అనంతసాగరం, మర్రిపాడు మండలాలు ఉన్నాయి. గత నెల నాల్గవ తేది నుంచి ప్రచారం ప్రారంభించిన తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, నియోజకవర్గం అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డి లు సభలో వైస్సార్సీపీ పార్టీ నుంచి వలసల వరదలు పారుతున్నాయి. పదుల సంఖ్యలో ప్రజా ప్రతినిధులు, వందల సంఖ్యలో కార్యకర్తలు వైస్సార్సీపీ ని వీడి తెలుగుదేశం పార్టీ లో చేరడం తో ఆ పార్టీ కి తలనొప్పి గా తయారైంది. తెలుగుదేశం పార్టీ నుంచి అక్కడక్కడ కొందరు వైస్సార్సీపీ లో చేరుతున్న వారు ఎన్ని రోజులు ఆ పార్టీ లో ఉంటారో అర్థం కానీ పరిస్థితి. ఇలాంటి సంఘటనే ఇటీవల సంగం లో జరిగింది. సంగం సర్పంచ్ రమణమ్మ వైస్సార్సీపీ నుంచి పోటీ చేసి గెలుపొందారు. వైస్సార్సీపీ నుంచి తెలుగుదేశం పార్టీ లోకి మారిన రవీంద్రారెడ్డి వర్గం లో రమణమ్మ ఉన్నా తెలుగుదేశం పార్టీ లోకి అప్పుడు వెళ్ళలేదు. సంగం లోని ఒక నేత తప్పుడు సూచనలతో రమణమ్మ కు మేకపాటి విక్రమ్ రెడ్డి వైస్సార్సీపీ కండువా కప్పారు. గంటల వ్యవది లోనే రమణమ్మ రవీంద్రారెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీ కండువా కప్పుకొని మాట్లాడారు. దీంతో వైస్సార్సీపీ పరువు కాస్త సంగం ప్రక్కన ప్రవహిస్తున్న పెన్నానది లో కలిసి పోయింది. సంగం లోని ఈ నేత ఒంటెద్దు పోకడలతోనే సంగం మండలం నుంచి భారీగా తెలుగుదేశం పార్టీ లోకి వెళ్లిపోయారు. పడమటిపాలెం సర్పంచ్ సీనియర్ నేత బాలకృష్ణ రెడ్డి, జంగాలకండ్రిక సీనియర్ నేత గంగపట్నం చంద్రశేఖరయ్య, వెంగారెడ్డి పాలెం సర్పంచ్ ఆనం ప్రసాద్ రెడ్డి, సిద్ధిపురం సర్పంచ్ ప్రసన్న, జంగాలకండ్రిక సర్పంచ్ గంగపట్నం సునీల్, వైస్సార్సీపీ పార్టీ పుట్టిన నాటి నుంచి ఆ పార్టీ లోనే ఉన్నా మెట్టుకూరు వాసుదేవ రెడ్డి, కొట్టు కరుణాకర్ రెడ్డి, మోహన్ రెడ్డి, రఘురామయ్య, పార్థసారథి రెడ్డి, భీమేశ్వరరెడ్డి, హరి రెడ్డి, జనార్దన్ రెడ్డి, అనిల్ రెడ్డి, రేణుకా రెడ్డి, పట్టాభిరామిరెడ్డి లు వైస్సార్సీపీ పార్టీ ని వీడిపోయారు. దీంతో సంగం మండలం లో వైస్సార్సీపీ పార్టీ తీవ్రంగా నష్టపోయింది. ఏ ఎస్ పేట మండలం లో సైతం సైతం రవీంద్రారెడ్డి, నరసింహ రెడ్డి లతో పాటు చిరమన సర్పంచ్ వెంకటేశ్వర్లు, ఎం పి టి సి కోటంరెడ్డి శైలజా రెడ్డి, రాజవోలు సర్పంచ్ గొల్లప్రోలు నరసయ్య, మహీధర్ రెడ్డి, మాల్యాద్రి నాయుడు, మరో వందమంది కి పైగా కార్యకర్తలు వైస్సార్సీపీ కి గుడ్ బై చెప్పి తెలుగుదేశం పార్టీ తీర్థం పుచుకొన్నారు. ఆత్మకూరు మున్సిపాలిటీలో నుంచి భారీగా నేతలతో పాటు 20వ వార్డు కౌన్సిలర్ సూరా భాస్కర్ రెడ్డి,18వ వార్డు కౌన్సిలర్ గంధళ్ళ వేణులు వైస్సార్సీపీ పార్టీ కి టాటా చెప్పారు. త్వరలోమరికొంతమంది కౌన్సిలర్ లు కూడా ఇదే బాటలో ఉన్నట్లు తెలుస్తుంది. ఆత్మకూరు రూరల్ లో మండలపరిషత్ అధ్యక్షులు కేతా వేణుగోపాల్ రెడ్డి వైస్సార్సీపీ నుంచి తెలుగుదేశం లోకి వెళ్లారు. రామిరెడ్డి మోహన్ రెడ్డి, బి. పెంచల్ రెడ్డి, మాల్యాద్రి రెడ్డి లు తెలుగుదేశం వాహనం ఎక్కేసారు. త్వరలో మరి కొంతమంది కూడా వీరి బాటలో ప్రయాణించుచున్నారు. మేకపాటి వారి సొంత మండలం లో కూడా వ్యతిరేక పవనాలు వీస్తున్నాయి. మండలం లోని చాబోలు సర్పంచ్ పుట్టం శ్రీనివాసులు రెడ్డి, మాజీ ఎం. పి. పి. పుట్టం బ్రహ్మానందరెడ్డి, పొంగూరు కండ్రిక సర్పంచ్ మాధవి, కే. శ్రీనివాసులు నాయుడు, వైస్సార్సీపీ ని వీడి తెలుగుదేశం పార్టీ లో చురుకైనా పాత్ర పోషిస్తున్నారు. చేజర్ల మండలం లో వైస్ ఎం. పి. పి. ప్రభావతి, పాడేరు సర్పంచ్ వెంకటేశ్వర్లు, పుట్టుపల్లి ఎం పి టి సి మస్తాన్, మాజీ ఎం పి పి అన్నలూరు శ్రీనివాసులు నాయుడు, చేజర్ల సొసైటీ మాజీ చైర్మన్ రాఘవ రెడ్డి లు తెలుగుదేశం లో చేరిపోయారు. అనంతసాగరం మండలం లో వలసలు పెద్ద గా లేకపోయినా ముందు ముందు రోజుల్లో అక్కడ కూడా వలసలు ప్రారంభమౌతాయని భావిస్తున్నారు.

**గౌతమ్ రెడ్డి వర్గం దూరం......**

అవినీతి మరక అంటని దివంగత నేత మేకపాటి గౌతమ్ రెడ్డి వర్గం ను ప్రస్తుత శాసన సభ్యులు వైస్సార్సీపీ ఆత్మకూరు నియోజకవర్గం అభ్యర్థి మేకపాటి విక్రమ్ రెడ్డి దూరం చేసుకొంటున్నారు. ప్రస్తుతం విక్రమ్ రెడ్డి వెంట ఉంటున్న కోటరీ గౌతమ్ రెడ్డి వర్గం తో ఎప్పటికైనా తమకు ముప్పు తప్పదని వారి మీద లేనిపోని చాడీలు చెప్పి విక్రమ్ రెడ్డి కి దూరం చేసారనే ఆరోపణలు ఉన్నాయి విక్రమ్ రెడ్డి చాడీలు నమ్మి గౌతమ్ రెడ్డి వర్గం ను పనులు చేయక పోవడం తో వారు తమను పొమ్మనలేక పొగ పెట్టుతున్నారని భావించి వెళ్లిపోతున్నారు. నియోజకవర్గం లో మేకపాటి గౌతమ్ రెడ్డి తో ఎక్కువ చనువు గా ఉంటూ వచ్చిన శ్రీకాంత్ రెడ్డి, పుట్టం బ్రాహ్మరెడ్డి, కూనం సుధాకర్ రెడ్డి, చల్లా రవి కుమార్ రెడ్డి, మెట్టుకూరు వాసుదేవ రెడ్డి, మదన్ మోహన్ రెడ్డి లు మాత్రమే వైస్సార్సీపీ కి మిగిలారు. మెట్టుకూరు వాసుదేవ రెడ్డి పరిస్థితి ని దారుణం గా మార్చి పార్టీ వేడి తెలుగుదేశం పార్టీ లో పరుగులు పెట్టేలా చేశారు. సంగం మండలం లో ఏ ఎన్నిక జరిగిన దివంగత నేత మేకపాటి గౌతమ్ రెడ్డి మాత్రం మెట్టుకూరు వాసుదేవ రెడ్డి ఇంటినే కార్యాలయం గా మార్చుకొని ఎన్నికలకు వెళ్లేవారు. ఉప ఎన్నికల్లో సైతం మేకపాటి విక్రమ్ రెడ్డి ఈ సంప్రదాయన్నే పాటించారు. దీంతో వాసుదేవ రెడ్డి విక్రమ్ రెడ్డి కి కూడా దగ్గర అవుతున్నారనే విషయం గ్రహించి ఆయన పై సంగం కు చెందిన ఒక నేత విక్రమ్ రెడ్డి కి చాడీలు చెప్పి వాసుదేవ రెడ్డి బయటకు వెళ్లిపోయేలా చేసారని ఆరోపణలు ఉన్నాయి. గత మూడు ఎన్నికల్లో వైస్సార్సీపీ పార్టీ కార్యాలయం గా ఉన్నా వాసుదేవ రెడ్డి ఇల్లు ఇప్పుడు తెలుగుదేశం పార్టీ కార్యాలయం గా మారడం గమనార్హం. ఇప్పటికైనా ఆత్మకూరు నియోజకవర్గం వైస్సార్సీపీ అభ్యర్థి మేకపాటి విక్రమ్ రెడ్డి క్షేత్ర స్థాయి లో వాస్తవాలు గమనించి, చాడీలు చెప్పిన వారిని దూరం గా పెట్టి ఆత్మకూరు లో బీటలు వారుతున్న మేకపాటి కోటను నిలిపేందుకు కృషి చేయాలని వైస్సార్సీపీ పార్టీ కార్యకర్తలు కోరుతున్నారు.

# 20, 21 డివిజన్లో హెూరెత్తిన కోటంరెడ్డి ఎన్నికల ప్రచారం

**నెల్లూరు రూరల్ ( మేజర్ న్యూస్)** నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 20,21వ డివిజన్ లో నెల్లూరు రూరల్ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి శుక్రవారం సాయంత్రం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అడుగడుగునా ఆయనకు ఘన స్వాగతం పలికారు ఈ సందర్భంగా కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే 18 సంవత్సరాల నిండిన ప్రతి మహిళకు ఆడబిడ్డ నిధి క్రింద నెలకు 1500 రూపాయలు నేరుగా మీ ఇంటికే చేరుతాయన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే తల్లికి వందనం పేరుతొ ఇంట్లో చదువుకొనే ప్రతి బిడ్డకు సంవత్సరానికి 15వేల రూపాయలు నేరుగా ఆ తల్లికే వస్తాయన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే దీపం పేరుతొ ప్రతి ఇంటికి సంవత్సరానికి 3 సిలిండర్లు ఉచితంగా ఇస్తారని చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే



మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తారన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తో పాటు తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

# చంద్రబాబు వస్తేనే ఉద్యోగ, ఉపాధ్యాయులు, కార్మిక, పెన్షనర్లకు మేలు

**- నెల్లూరు పార్లమెంట్ ఎన్డీఏ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే అభ్యర్థి ప్రశాంతిరెడ్డిని కలిసిన ఆంధ్రప్రదేశ్ పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు, సభ్యులు**

**- చంద్రబాబు గెలుపు - పెన్షనర్ల పిలుపు కరపత్రాన్ని ఆవిష్కరించిన వి.పి.ఆర్**

**నెల్లూరు (మేజర్ న్యూస్)**నెల్లూరు పార్లమెంట్ ఎన్డీఏ ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిగారిని ఆంధ్రప్రదేశ్ పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు, సభ్యులు...నెల్లూరు వి.పి.ఆర్ నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో పెన్షనర్లు పడుతున్న ఇబ్బందులను, డిమాండ్లను వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎన్డీఏ ప్రభుత్వం, ఇక్కడ తెలుగుదేశం అధికారంలోకి రాగానే...ఆంధ్రప్రదేశ్ పెన్షనర్స్ అసోసియేషన్ నాయకుల సమస్యలన్నింటిని చర్చించి పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా చంద్రబాబు గెలుపు – పెన్షనర్ల పిలుపు కరపత్రాన్ని వి.పి.ఆర్, ప్రశాంతిరెడ్డి ఆవిష్కరించారు.



ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ ఏపీ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ ఐ లక్ష్మీ నారాయణ, మాజీ ప్రెసిడెంట్ ఏపీ ఎన్జీవో అసోసియేషన్ పూర్ణ చంద్రరావు, మాజీ ప్రెసిడెంట్ ఏపీ సెక్రటరీయేట్ అసోసియేష్ పీ గురవయ్య, మాజీ ప్రెసిడెంట్ మెడికల్ అండ్ హెల్త్ ఎన్జీవో అసోసియేషన్ జీ విజడమ్ చౌదరి, ఆలిండియా సెక్రటరీ పెన్షన్ అసోసియేషన్ పీ నాగరాజు,శ్రీనివాసరావు, మధుసూదన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## కౌంటింగ్ కేంద్రంలో అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలి

**-జిల్లా కలెక్టర్ హరి నారాయణన్**



**నెల్లూరు కలెక్టరేట్ (మేజర్ న్యూస్)**2024 సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపునకు సంబంధించి కౌంటింగ్ కేంద్రంలో అవసరమైన ఏర్పాట్లను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం. హరి నారాయణన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం నెల్లూరు రూరల్ పరిధిలోని కనుపర్తిపాడు ప్రియదర్శిని ఇంజినీరింగ్ కాలేజిలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములు మరియు కౌంటింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కౌంటింగ్ కేంద్రాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. స్ట్రాంగ్ రూమ్ ల వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట నెల్లూరు, నెల్లూరు రూరల్ ఆర్వోలు వికాస్, మలోల తదితరులు వున్నారు.

## ఇంటర్మీడియట్ ఫలితాల్లో కృష్ణ చైతన్య కాలేజీ దే హవా.

**నెల్లూరు ఎడ్యుకేషన్ న్యూస్:**ఇంటర్మీడియట్ 20224 ఫలితాల్లో జూనియర్, సీనియర్ ఇంటర్ ఫలితాల్లో కృష్ణ చైతన్య విద్యార్థులు అద్భుతమైన ఫలితాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా డైరెక్టర్స్ రానా ప్రమోద్ రెడ్డి, డాక్టర్ ఆర్ వి కృష్ణారెడ్డి మాట్లాడుతూ జూనియర్ ఎంపీసీ విభాగంలో పి .తేజస్వి 464 మార్కులు సాధించిందని, జూనియర్ బైపీసీ విభాగంలో స్రవంతి 440 మార్కులు సాధించిందని, సీనియర్ ఎంపీసీ భాగంలో ఖాదర్ మస్తాన్ 989 మార్కులు సాధించి విజయం సాధించారని తెలిపారు. విద్యార్థులు ఇంతటి ఘనవిజయాన్ని సాధించడం కృష్ణ చైతన్య సంస్థలకు ఎంతో గర్వంగా ఉందని తెలిపారు.

## సేవ చేసే వేమిరెడ్డి కావాలా... దోచుకునే విజయ సాయి రెడ్డి కావాలా

**... విజయ్ సాయి రెడ్డి ఏ2 గానే ప్రసిద్ధి**

**... ఆయన నెల్లూరు అని చెప్పుకోవడం సిగ్గుచేటు**

**.. జనసేన 4వ డివిజన్ అధ్యక్షులు అనుదీప్ రెడ్డి**

**నెల్లూరు (మేజర్ న్యూస్)**నెల్లూరు జిల్లాలో నిరంతరం సేవా కార్యక్రమాలు చేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సేవలు కావాలా కొండలను సైతం పిండి చేసి దోచుకునే విజయ్ సాయి రెడ్డి కావాలో నెల్లూరు ప్రజలు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని జనసేన నాలుగో డివిజన్ ఇన్చార్జి అనుదీప్ పేర్కొన్నారు. నెల్లూరు నగరంలోని హెూటల్ కృత్తింగ లో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ నెల్లూరు జిల్లా అంటే.. మొట్టమొదట మహాత్మ గాంధీ వెంట నడిచిన పొట్టి శ్రీరాములు గుర్తుకు వస్తారన్నారు. తనది నెల్లూరు అని నేడు విజయ్ సాయి రెడ్డి చెప్పుకుంటున్నాడని ఆయన రాష్ట్ర ప్రజలకు ఏ 2 గానే పరిచయమన్నారు. దొంగ లెక్కలు రాసి అడ్డంగా దొరికిపోయి నెల్లూరు ప్రతిష్టను మంటగలిపారన్నారు. సేవా తత్పరుడు, ఆధ్యాత్మిక చింతన కలిగిన వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో గతంలో ఉండడం ఆ పార్టీ పేరు ప్రతిష్టలను పెంపొందించిందన్నారు. అనేక సేవా కార్యక్రమాలకు వేమిరెడ్డి తన సొంత నిధులను కేటాయించారన్నారు . మరోవైపు విజయ్ సాయి రెడ్డి నెల్లూరు జిల్లాలో క్వార్ట్జ్, సిలికా, ఇసుక, దందాల వెనక ఉన్నారన్నారు. నెల్లూరు జిల్లా నుమాజీ మంత్రి పొంగూరు నారాయణ .5000 కోట్లు అభివృద్ధి చేసి చూపించారని చర్చిలకు, దేవలకు, మసీదులకు ఆర్థిక సహాయం చేశారన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి జనసేన బిజెపి కూటమి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నేతలు పవన్ యాదవ్, కరీం, కలువాయి సుదీర్, సుల్తాన్, అలేక్, ఉదయ్, వెంకటరమణ,